జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -77 | ఆదివారం 7-1-2024 | పేజీలు -4. | వెల రూ.2/-

గుంటూరు కారం భలే క్రేజ్

జగన్ సిఎ అయ్యాక ఆందోళనాంధ్రప్రదేశ్

ఆందోలన చేస్తున్న అంగన్‌వాడీలపై ఎస్మానా - సిఎం తీరుపై మండిపడ్డ అచ్చన్న, రామ్మోహన్

వివరాలు 2లో

అయోధ్యలో శరవేగంగా ప్రాణప్రతిష్ఠ ఏర్పాట్లు

- దేశవ్యాప్తంగా 6వేలకు పైగా ప్రముఖుల హాజరు

భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టిన పోలీసులు

రెడ్, ఎల్లో జోన్లుగా విభజించిన అధికారులు

2లో

పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగరేస్తాం

-కాంగ్రెస్ ప్రచారమే తప్ప పనితనం లేదు
- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

వివరాలు 2లో

షర్మిల కుమారుడి పెళ్లి

స్వయంగా వెళ్లి ఆహ్వానించిన షర్మిల

హైదరాబాద్,జనవరి6జనవాహిని
తన కుమారుడి వివాహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వైఎస్ షర్మిల ఆహ్వానించారు. జనవరి 6వ తేదీ శనివారం జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి చేరుకున్న షర్మిల.. ఆయనను కలిసి.. తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టినందుకు రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత షర్మిల తొలిసారి ఆయనను కలిశారు. షర్మిల తన పార్టీ వైఎస్ఆర్టీపీని కాంగ్రెస్ లో విలీనం చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో అధిష్టానం.. ఆమెను ఏపీలో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా నియమించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏపీలో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఏపీలో పటిష్టం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది.

నగరం నాలుగు వైపులా డంపింగ్ యార్డు

ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందులు లేకుండా చర్యలు

మూసీపరివాహకంలో మెట్రో అభివృద్ధి

అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్,జనవరి6 జనవాహిని
హైదరాబాద్ చుట్టూ నాలుగువైపులా నాలుగు డంప్ యార్డులను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ డంప్ యార్డులతో ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరానికంతటికి జవహర్‌నగర్‌లో ఒకే డంప్ యార్డు ఉన్నారు. ప్రతిరోజు సుమారు 8వేల టన్నుల చెత్తను జవహర్‌నగర్ డంప్ యార్డుకు చేరవేయడం జరుగుతున్నది. డంప్‌యార్డ్‌తో వాయు కాలుష్యం, చెడువాసన వంటి వాటితో చుట్టుపక్కల ఉండే ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. కాలుష్యాన్ని తగ్గించే విధంగా సిటీకి దూరంగా గతంలో శంషాబాద్, మెదక్ వైపు డంప్ యార్డు సైట్‌లను పరిశీలించామని అధికారులు ముఖ్యమంత్రి

- మిగతా 2లో పేజీలో

మరో ఘనత సాధించిన ఇస్రో

- గమ్యస్థానం చేరుకున్న ఆదిత్య ఎల్1స్పేస్ క్రాఫ్ట్

-హాలో కక్ష్యలోకి వ్యోమనౌకను ప్రవేశ పెట్టిన శాస్త్రవేత్తలు

-శాస్త్రవేత్తలను అభినందించిన ప్రధాని మోడీ

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో ఘనత సాధించింది. సూర్యున్ని అధ్యయనం చేసేందుకు నింగిలోకి పంపించిన ఆదిత్య ఎల్1స్పేస్ క్రాఫ్ట్ విజయవంతంగా తన గమ్యస్థానాన్ని చేరుకుంది. ఈ స్పేస్ క్రాఫ్ట్ ను తుది కక్ష్యలోకి ప్రవేశ పెట్టేందుకు శనివారం చేపట్టిన కీలక పక్రియ విజయవంతమైంది.

మూడు క్లస్టర్లుగా తెలంగాణ విభజన

- పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక కార్యాచరణ
- తెలంగాణ అంతటా అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు
- గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరణ
- సరికొత్త ఫ్రెండ్లీ పాలసీతో ముందుడుగు
- డ్రగ్ ప్రతినిధులతో బేటీలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్,జనవరి6జనవాహిని
తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ప్రాంతం అర్బన్ క్లస్టర్‌గా, ఓఆర్ఆర్ – ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతాన్ని సెమీ అర్బన్ క్లస్టర్, ఆర్ఆర్ఆర్ తర్వాత ప్రాంతమంతా రూరల్ క్లస్టర్‌గా విభజించనున్నట్లు సీఎం చెప్పారు. బల్క్ డ్రగ్ ఉత్పత్తి సంస్థల అసోసియేషన్ ప్రతినిధులతో శనివారం సీఎం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పెట్టుబడులు ఆహ్వానించేలా ఫ్రెండ్లీ పారిశ్రామిక విధానం అమలు చేస్తాం. హైదరాబాద్ తరహాలో రాష్ట్రమంతటా అభివృద్ధి చేస్తాం. అన్నిరంగాల పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తాం. కొత్తగా ఫార్మా విలేజీలు నిర్మిస్తాం. 2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలి. సుదీర్ఘ లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపకల్పన చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేవారి ప్రతి పైసాకు రక్షణ కల్పిస్తాం. పారిశ్రామిక

- మిగతా 2లో పేజీలో

మాజీ రాష్ట్రపతితో సిఎం భేటీ

మాజీ గవర్నర్ నరసింహన్ రాక

హైదరాబాద్,జనవరి6జనవాహిని
హైదరాబాద్ రాజ్‌భవన్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను సిఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి సన్మానించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇదిలావుంటే మాజీ గవర్నర్ నరసింహన్ శనివారం సిఎం రేవంత్‌ను కలిశారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. సిఎం ఆయనను ఉచితరీతిన సత్కరించారు.
తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి ఆదరణ లభించి కాంగ్రెస్ అధికారం చేపట్టింది. సిఎంగ ఆరేవంత్ ప్రమాణం చేసి పాలన సాగిస్తున్నారు. సరిగ్గా నెలరోజులు కావచ్చింది. ఈ క్రమంలో ఇద్దరు ప్రముఖులను కలవడం విశేషం.

మూడు క్లస్టర్లుగా తెలంగాణ విభజన

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతం కాకుండా.. అన్ని ప్రాంతాల్లో జరగాలి. పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాల్సి ఉందన్నారు . ఫార్మాసిటీపై ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయి. ఇది ఒకే చోట కాకుండా ఫార్మా విలేజీలు అభివృద్ధి చేస్తాం. ఓఆర్ఆర్‌కు 14 రేడియల్ రోడ్లు, 12 హైవేల కనెక్టివిటీ ఉంది. ఓఆర్ఆర్, హైవేలకు దగ్గరలో ఉండేలా.. సుమారు వెయ్యి నుంచి 3వేల ఎకరాలకు ఒక ఫార్మా విలేజ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రజల జీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ పరిశ్రమలు ఉండాలని తెలిపారు. 2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే భవిష్యత్తు లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపకల్పన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి.. పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండీ పాలసీని అనుసరిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరించాలనేది తమ లక్ష్యమని తెలిపారు. నగరాలు, పట్టణాల్లో అభివృద్ధి ఫలాలు, పెట్టుబడులతోనే గ్రామాలు, గ్రామీణ ప్రాంతాల సౌభాగ్యం, సంక్షేమం ముడిపడి ఉంటుందని అన్నారు. పారిశ్రామికంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందేలా ఫ్రెండ్లీ పాలసీని అమలు చేసేందుకు ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ పాలసీలో భాగంగా తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు లోపల అర్బన్ క్లస్టర్, ఓఆర్ఆర్ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతం సెమీ అర్బన్ క్లస్టర్‌గా, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత చుట్టూరా ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. తెలంగాణ ప్రాంతంలో 1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృద్ధికి అనుసరించిన ఫార్ములా ఒక తీరుగా ఉంటే.. 2004 నుంచి 2014 వరకు అది మరో మెట్టుకు చేరుకుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇది అత్యున్నత వృద్ధి దశకు చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి విషయంలో అపోహలు, అనుమానాలకు తావు లేదని అన్నారు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ కల్పిస్తామని, అంతకంతకు విలువ కూడా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా కొత్త పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఒక్కచోటే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా.. తెలంగాణలోని అన్ని ప్రాంతాలు హైదరాబాద్ తరహాలోనే అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయని తెలిపారు.

నగరం నాలుగు వైపులా డంపింగ్ యార్డు

(మొదటి పేజీ తరువాయి)

దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. చెత్త ద్వారా 15మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని, ఇందుకుకు టీఎస్ఎస్పీడీసీఎల్‌తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చెత్తను సాధ్యమైనంత వరకు రీసైకిల్ చేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారం అందిస్తామన్నారు.

మెట్రో రైల్ సీఐఐ ప్రతినిధుల సమావేశంలో మెట్రో రైల్ రూట్ విస్తరణపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టతను ఇచ్చారు. గతంలో గచ్చిబోలి ? ఎయిర్‌పోర్టు వరకు 32 కిలోమీటర్ల మేర ప్రణాళికలు రూపొందించారని, దాంతో సామాన్య జనాలకు పెద్దగా ఉపయోగం లేదన్నారు. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అధికంగా ధనికులు ఉండడంతో వారంతా ఎక్కువగా సొంత వాహనాలు వాడుతున్నారని అన్నారు. గతంలో సర్వే చేసిన గౌలిగూడ-ఫలక్‌నుమా- ఏయిర్ పోర్టు రూట్, ఎల్బీనగర్ నుంచి ఎయిర్ పోర్టు రూట్‌ను ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతాల నుంచి అరబ్ దేశాలకు అధికంగా వెళ్తుంటారని, విదేశాలకు వెళ్లే వారి కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వెళ్లి సెండాఫ్ ఇస్తుంటారని అందుకే ఈ రూట్ చాలా వినియోగకరంగా ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.మూసీ నది పరీవాహక ప్రాంతాన్ని తొలిదశలో 55 కిలోమీటర్ల మేర మెట్రో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. రింగ్ రోడ్ టూ రింగ్ రోడ్ మొత్తం ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సీఎం అన్నారు. మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో ఐకానిక్ డిజైన్లలతో అమ్యూజ్‌మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్ వాటర్ స్పోర్ట్స్, స్ట్రీట్ వెండర్స్, బిజినెస్ ఏరియా, షాపింగ్ మాల్స్‌తో అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. మూసి నది పరీవాహక ప్రాంతాల్లో నెలకొన్న చారిత్రాత్మక కట్టడాలయిన చార్మినార్, గొల్కొండ, సెవెన్ టూంబ్స్, తారామతి బారాదరి తదితర వాటిని అనసంధానిస్తూ ఒక టూరిజం సర్క్యూట్‌ను రూపొందించాలని సూచించారు. ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పీపీపీ మోడల్‌లో పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు రాత్రి సమయం ఆహ్లాదకరంగా గడిపేందుకు సౌకర్యాలు కల్పించేందుకు పరిశీలించాలన్నారు. మూసీ నది పరీవాహక ప్రాంతంలో చెక్ డ్యాములను నిర్మించి వాటర్ ఫౌంటెన్స్, వాటర్ ఫాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ÷ఫ్ స్టార్ హోటల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం సహకారమందిస్తుందన్నారు.

వాళ్లు మనుషులు కాదు.

ఇజ్రాయెల్ సైన్యం హమాస్ దళాలను అంతమొందించడమే లక్ష్యంగా గాజాపై భీకర దాడులు చేస్తోంది. అక్టోబర్ 7న మొదటి సారి హమాస్ దళాలు ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేయడంతో దానికి ప్రతిగా ఇజ్రాయెల్ సైన్యం గాజాపై వైమానిక, భూతల దాడులతో విరుచుకుపడుతోంది.అయితే యుద్ధం కారణంగా ఎందరో అమాయకులు బలయ్యారు. అనాగరికమైన హమాస్ దళాల కిరాతకమైన ప్రవర్తనను ఒక వారి దాడుల నుంచి బయటపడిన ఓ వ్యక్తి తాను ప్రత్యక్షంగా చూసిన హమాస్ ఆగడాలను ఓ మీడియా సంస్థకు తెలియజేశారు.హమాస్ దాడుల నుంచి బయటపడిని రాజ్ కోహెన్.. తాను ప్రత్యక్షంగా చూసిన హమాస్‌కు సంబంధంచిన దారుణమైన ఘటనను వెల్లడించారు.

ఉక్రెయిన్‌పై రష్యా దాడి..

ఖచ్చితంగా ఉత్తర కొరియా మిసైల్!

ఉక్రెయిన్‌పై రష్యా దాడులను కొనసాగిస్తూనే ఉంది. ఇటీవల ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ నగరంపై మిసైల్ దాడి చేసింది. ఖార్కివ్‌పై రష్యా ప్రయోగించిన మిసైల్ ఆ దేశానికి చెందినది కాదని ఉక్రెయిన్ ప్రతినిధి డిమిట్రో చుబెంకో అన్నారు.జనవరి 2 తేదీని ఖార్కివ్ నగరంపై దాడి చేసిన రష్యా మిసైల్ గమనిస్తే.. రష్యా దేశానికి చెందినది కాదని తెలుస్తోందని పేర్కొన్నారు.గతంలో రష్యా ప్రయోగించిన మిసైల్ కంటే పెద్దదిగా ఉందని అ?న్నారు. దాని తయారి విధానం చూస్తే.. అధునాతనమైనదిగా లేదని చెప్పారు. గతంలో ఖార్కివ్‌పై రష్యా ప్రయోగించిన మిసైల్.. ఇప్పటి మిసైల్‌ను పరిశీలిస్తే అది ఉత్తర కొరియాకు చెందినదిగా నిర్ధారించడానికి అవకాశలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. నాజిల్, ఎలక్ట్రికల్ వైండింగ్స్, పలు పరికారలు కూడా చాలా వ్యత్యాసంతో ఉన్నాయని తెలిపారు.ఇది ఖచ్చితంగా ఉత్తర కొరియా మిసైల్ అని తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నట్లు కూడా డిమిట్రో చుబెంకో తెలిపారు. అందుకే రష్యా వేసిన మిసైల్ ఉత్తర కొరియా నుంచి సరఫరా చేసినట్లుగా అనుమానం కలుగుతోందని తెలిపారు. రష్యా ఖార్కివ్ నగరంపై చేసిన మిసైల్ దాడిలో ఇద్దరు మృతి చెందగా.. 60 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు

– నిందితులకు వారెంట్ జారీ

హైదరాబాద్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో నాంపల్లి కోర్టు సంచలన తీర్పును వెల్లడిం చింది. ఈ కేసులో 7 మంది నిందితులకు ఒకేసారి నాన్ బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది.నాంపల్లి కోర్టు శుక్రవారం ముద్దాయిందరినీ ఎగ్జామినేషన్ కొరకు హాజరు కావాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.అయితే కోర్టు ఆదేశాలను నిందితులు %ూ17, 18, 23, 25, 27, 28, ూ%37 బేఖాతరు చేస్తూ కోర్టుకు హాజరుకాలేదు. విచారణకు గైర్హాజరైన నిందితులు.. గైర్హాజరు పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే నిందితులుకు అనుమతి నిరాకరిస్తూ వారిపై నాంపల్లి న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఏడుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

మున్సిపల్ కార్మికులు సమ్మె విరమిస్తే నోటిఫికేషన్ ఇస్తాం: మంత్రి బొత్స

అమరావతి: మున్సిపల్ కార్మిక సంఘాల అన్ని డిమాండ్లను అంగీకరించామని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. సచివాలయంలో మున్సిపల్ కార్మిక సంఘాలతో మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఉన్నతాధికారులు చర్చలు జరిపారు.అనంతరం
మంత్రి బొత్స మీడియాతో మాట్లాడారు. "హెల్త్ అలవెన్స్ రూ.6వేలు వేతనంతో కలిపి ఇవ్వాలని నిర్ణయించాం. హెల్త్ అలవెన్స్ పేరు లేకుండా మొత్తం వేతనంగానే ఇస్తామని చెప్పాం. ప్రమాదవశాత్తూ చనిపోతే ఇచ్చే పరిహారం రూ.5లక్షల నుంచి రూ.7లక్షలకు పెంచాం. పరిహారం మొత్తాన్ని కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇస్తామని చెప్పాం. మరికొన్ని డిమాండ్లకూ మంత్రుల కమిటీ అంగీకారం తెలిపింది.

అయోధ్యలో శరవేగంగా ప్రాణప్రతిష్ట ఏర్పాట్లు

అయోధ్య,జనవరి6 అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠకు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. జనవరి 22న జరిగే ఈ మహత్తర కార్యక్రమానికి హాజరుకావల్సి దిగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్.. దేశవ్యాప్తంగా ప్రముఖులకు ఆహ్వానాలు పంపుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా 6,000 మందికి పైగా ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది. మరికొద్ది రోజుల్లో అయోధ్యలో జరగనున్న రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 16 నుంచి ప్రారంభమయ్యే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జనవరి 22 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో భద్రతా సిబ్బందిని అయోధ్య లోని వివిధ ప్రాంతాల్లో మోహరించనున్నారు. డీజీపీ ప్రశాంత్ కుమార్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం జనవరి 22న ఆలయ విధుల్లో పాల్గొనే పోలీసులెవరూ స్మార్ట్ ఫోన్‌లను ఉపయోగించకూడదు. అలాగే ఈ వేడుక ముగిసిన నాలుగు రోజుల తర్వాత జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో భద్రతా సిబ్బంది స్మార్ట్ మొబైల్ ఫోన్‌లను ఉపయోగించకూడని డీజీపీ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. రామమందిర సముదాయానికి సంబంధించిన సమగ్ర భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఈ ప్రాంతాన్నంతటినీ రెడ్, ఎల్లో జోన్‌లుగా విభజించారు. రామజన్మభూమి కాంప్లెక్స్‌ను రెడ్ జోన్‌లో ఉంచారు. 6 కంపెనీల సీఆర్‌పీఎఫ్, 3 కంపెనీల పీఏసీ, 9 కంపెనీల ఎస్ఎస్ఎఫ్, 300 మంది పోలీసు సిబ్బంది, 47 మంది అగ్నిమాపక సిబ్బంది, 38 మంది ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, 40 మంది రేడియో పోలీసు సిబ్బందికి రామాలయం, దాని ప్రాంగణం భద్రత బాధ్యతలు అప్పగించారు. అయోధ్య భద్రతకు రూ.90 కోట్ల బ్జడెట్ కేటాయించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద అయోధ్యలో ఏఐ ఆధారిత వ్యవస్థను కూడా అమలు చేయనున్నారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌కు చెందిన రెండు బృందాలు, రెండు విధ్వంసక నిరోధక దళాలు, పీఏసీకి చెందిన ఒక కమాండో యూనిట్, ఎటీఎస్, ఎస్‌టీఎఫ్‌లకు చెందిన ఒక్కో యూనిట్, ఎన్ఎస్‌జీతో సహా సెంట్రల్ ఏజెన్సీలను కూడా ఆలయ భద్రత విధుల్లో మోహరించనున్నారు. ఎల్లో జోన్‌లోని కనక్‌భవన్, హనుమాన్‌గఢి ప్రాంతాల్లో కూడా పటిష్ట భద్రత ఉంటుంది. ఎల్లో జోన్‌లో 34 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 71 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 312 మంది కానిస్టేబుళ్లు భద్రతను పర్యవేక్షించనున్నారు.

జగన్ సిఎం అయ్యాక ఆందోళ నాంధ్రప్రదేశ్

శ్రీకాకుళం,జనవరి6(ఆర్ఎన్ఎ): జగన్ సీఎం అయ్యాక ఆందోళన ఆంధ్రప్రదేశ్‌గా మారిపోయిందని, అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తే ఎస్మా ప్రయోగిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు విమర్శలు గుప్పించారు. టీఎన్‌టీయూసీ కార్మిక చైతన్య బస్సుయాత్రను ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. టెక్కలి నుంచి కుప్పం వరకు కార్మిక చైతన్య బస్సు యాత్ర సాగనుంది.

'దుర్మార్గుడు జగన్ సీఎం అయ్యాక ఆందోళన ఆంధ్రప్రదేశ్ గా మారిపోయింది. అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తే ఎస్మా ప్రయోగిస్తున్నారు. మరో 3 నెలల్లో టిడిపి ప్రభుత్వం వస్తుంది. అంగన్వాడీలకు న్యాయం చేస్తాం. ఎస్మా జిఓ జగన్ రెడ్డి మడిచి జేబులో పెట్టుకో. జగన్ నా ఎస్సీ, నా బీసీ అని ప్రగల్భాలు పలికారు. మొన్న ఎమ్మెల్యేల బదిలీల్లో ఎక్కువశాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే ఉన్నారు. నీకు దమ్ముంటే పుంగనూరు పెద్దిరెడ్డిని మార్చు. అంబటి రాయుడు తెలియక వైసీపీలో చేరాడు.

5 రోజుల్లో అంబటి రాయుడుకి జగన్ బండారం అర్థమయ్యింది. ఐదు రోజులకే డక్ ఔట్ అయ్యిపోయాడు.' అని అచ్చెన్నాయుడు అన్నారు. 'వైసీపీ మూనిగిపోతున్న నావ. దీనికి నిదర్శనం జగన్ బాణం చెల్లమ్మ ప్రక్కకు వెళ్లిపోవటమే. ఎన్నికల ముందు అందరికి ముద్దులు పెట్టి.. ఇప్పుడు గుద్దులు గుద్దుతున్నారు. చివరికి సొంత కుటుంబ సభ్యులనూ వదలడం లేదు. శ్రీకాకుళం నుంచి సైకిల్ యాత్ర చేసిన కార్యకర్తలపై పెద్దిరెడ్డి దాడి చేశారు. ఇప్పుడు బస్సు పంపుతున్నాం ఏమి చేస్తావో చూస్తాం.' అని ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు.

మరో ఘనత సాధించిన ఇస్రో



బెంగళూర్,జనవరి6: భూమి నుంచి సూర్యుని దిశగా 15 లక్షల కి.మీ దూరంలోని లగ్రాంజ్ పాయింట్ చుట్టూ ఉన్న హాలో కక్ష్యలోకి ఈ వ్యోమనౌకను సాయంత్రం 4 గంటలకు ప్రవేశపెట్టారు. ఈ ఉపగ్రహం ఐదేళ్ల పాటు సేవలందించనుంది. హాలో కక్ష్య నుంచి ఇది నిరంతరం సూర్యున్ని పర్యవేక్షిస్తుంది.

ఈ విషయాన్ని ప్రధాని మోడీ ట్వీట్ చేసి తెలిపారు. ప్రయోగం విజయవంతం చేసిన శాస్త్రవేత్తలను అభినందించారు. భారతదేశం మరో మైలురాయిని చేరిందని ప్రకటన చేశారు. భూమి నుంచి సూర్యుని దిశగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో గల లగ్రాంజ్ పాయింట్ చుట్టూ ఉన్న హాలో కక్ష్యలోకి ఆదిత్య ఎల్1ను శాస్త్రవేత్తలు పంపించారు. అక్కడ సూర్యుడిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. సౌర వాతావరణాన్ని లోతుగా అధ్యయనం చేయడం ఆదిత్య ఎల్ 1 లక్ష్యం. సూర్యుడిని పరిశోధించేందుకు ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇదేననే సంగతి తెలిసిందే. గత ఏడాది సెప్టెంబర్ 2వ తేదీన శ్రీహరికోట నుంచి ప్రయోగం చేపట్టారు. వ్యోమనౌక ఏడు పేలోడ్లను మోసుకెళ్లింది. సౌర వాతావరణం, సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్ తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు కీలక సమాచారాన్ని ఆదిత్య ఎల్1 అందించనుంది.

పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగరేస్తాం

హైదరాబాద్,జనవరి6 పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే బాల్క సుమన్ స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గ నాయకులతో శనివారం సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ.. నేతలు సూచనలు, అభిప్రాయాలను పెద్దలు స్వీకరించారని తెలిపారు. సమష్టి కృషితో పనిచేయాలని నిర్ణయించారని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలుపుపై పార్టీ పెద్దలు దిశానిర్దేశం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ పని తక్కువ.. ప్రచారం ఎక్కువ అన్నట్టు ఉందని బాల్క సుమన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్ కార్యకర్తలపై ఎందుకు దాడులకు దిగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రైతుబంధు కింద విడుదల చేసిన డబ్బులు ఏమైపోయాయని ప్రశ్నించారు. గత ప్రభుత్వం పథకాలకు ఇచ్చిన ప్రోసీడింగ్ నిలిపివేడయం సరికాదని అన్నారు. ప్రజాపాలన పేరుతో హామీల అమలును వాయిదా వేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అసెంబ్లీ ముందు కంచెలు ఎందుకు కూలగొట్టలేదని ప్రశ్నించారు. ప్రజాపాలన పేరుతో దరిద్రపు పాలన చేస్తున్నారని అన్నారు.

ప్రభంజనంలా సాధికార యాత్ర..

– అడుగడుగునా అపూర్వ స్పందన

విశాఖపట్నం: విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 41వ రోజు వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం ఉప్పెనలా తరలివచ్చారు. అడగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతూ నీరాజనం పలికారు.బస్సు యాత్రలో భాగంగా గ్రేటర్ విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని 26వ వార్డులోని ఎన్‌జీజీఓస్ కాలనీలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన జీవీఎంసీ స్కూల్‌ను వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు.అనంతరం మాధవధార నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీని చేపట్టారు. వేలాది బైక్ లతో సామాజిక సాధికార బస్సుయాత్ర కైలాసపురం వద్ద ఇన్ ఆర్బిట్ మాల్ స్థలంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వద్దకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి మేరుగ నాగార్జున, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జగ్గుపల్లి సుభద్ర, గ్రేటర్ విశాఖ మేయర్ హరి వెంకట కుమారి, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు హాజరయ్యారు.

సాయి కీర్తన పబ్లిక్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంభరాలు..

నంద్యాల ప్రతినిధి. జనవరి 6. జనవాహిణి న్యూస్.స్థానిక నంద్యాల పట్టణంలోని సాయి కీర్తన పబ్లిక్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా పిల్లలకు బోగిపళ్ళను పలువురు పెద్దలు, తల్లి తండ్రులు పిల్లలకు అక్షింతలు వేసి ఆశీర్వద్విస్తూ సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని అర్థం అయ్యేవిధంగా ఈ కార్యక్రమం ఘనంగా స్కూల్ యాజమాన్యం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ యస్.మహేశ్వరీ మాట్లాడుతూ రాబోయే తరలకు మన సంస్కృతిని పండగల గొప్పతనాలను కాపాడుకోవాలని మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తేజపరుస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యాక్రమంలో విద్యార్థులు తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు శిరీష, సుమలత, నారాయణ,మహబూబ్ పాషా మరియు పలువురు పెద్దలు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా డ్రాఫ్ట్ విడుదల

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 6 (జనవాహిని న్యూస్):వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తన చాంబర్ లో సమావేశం నిర్వహించి డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విడుదల చేసిన ఎలక్ట్రోల్ డ్రాఫ్ట్ పబ్లికేషన్ లో ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉంటే ఈనెల 22వ తేదీ వరకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. అభ్యంతరాలను స్వీకరించి పరిశీలన అనంతరం తుది ఓటరు జాబితాను ఫిబ్రవరి మాసం 8వ తేదీ నాడు ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల ప్రతినిధులకు డ్రాఫ్ట్ ఓటరు జాబితాను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపరింటెండెంటెంట్ శ్రీనివాస్ వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు– డాటా ఎంట్రీ..!

పారదర్శకంగా ఎంట్రీ ప్రక్రియ వేగవంతం

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డివికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 6 (జనవాహిని న్యూస్):ప్రజా పాలనలో భాగంగా డిసెంబర్ 28 నుండి ఈనెల 6 వరకు ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా వెబ్ సైట్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు.శనివారం పరిగి మండల కేంద్రంలోని మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు స్థానిక శ్రీ సాయి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహిస్తున్న డాటా ఎంట్రీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ శనివారం నాటికి ముగుస్తున్న సందర్భంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు.

కొడంగల్ లో వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయం

స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాణి కు ముదిని

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 6 (జనవాహిని న్యూస్):కొడంగల్ నియోజకవర్గంలో వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయం (%హ్ఎఅశ్రీశ్రీ ణవజవశ్రీశీజూఎవత్ ఖఅఅజవతీంఱ్ఎ%) ఏర్పాటుకు అనువైన స్థల పరిశీలనకు శనివారం రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి బొమ్మరాస్పేట్, కొడంగల్ లోని మల్కాపూర్ గ్రామంలో అవసరమైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (%ఖూఆఆ%) స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ %హ్ఎఖ% నగేష్, టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామ జన్మభూమి అక్షతల వితరణ - జన జాగరణ

సిద్దిపేట జిల్లా : (జనవహిణి.గడిపే శరత్)హుస్నాబాద్ నియోజకవర్గం.కోహెడ మండలం.వెంకటేశ్వర పల్లి గ్రామంలో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పిలుపు మేరకు అయోధ్య నుండి వచ్చిన శ్రీ రాముని అక్షతలను గ్రామంలో ఈరోజు ఇంటింటికీ చేర్చడం జరిగింది. మహా సంకల్పంతో జన జాగరణ అభియాన్ కార్యక్రమం విస్తృత స్థాయి సమావేశం హనుమాన్ దేవాలయం అయోధ్య శ్రీ రామాలయ విగ్రహ ప్రతిష్ఠలో ప్రతీ హిందూ కుటుంబాన్ని భాగస్వామ్యం చేయబోయే మహా కార్యానికి సన్నద్ధం అవుదాం అనే బృహత్తార మహోత్సవంలో శ్రీ రామ ఆశీర్వాద అక్షతలను గడప గడప చేర్చడం చాలా గొప్ప శుభపరిణామనీ ఈసందర్భంగా భక్తులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట భాగ్యలక్ష్మి – ఆంజనేయులు, గుజ్జ శ్రీనివాస్ రెడ్డి, పల్లె లక్ష్మరెడ్డి, తూటీ సంజీవరెడ్డి, గుజ్జ సంజీవ్ రెడ్డి, పినిరెడ్డి రాజిరెడ్డి, కంది సత్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి ఆదిరెడ్డి, సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు, బొగ్గుల సంపత్, పండుగ శ్రీనివాస్,ముడికే శ్రీనివాస్, గాజుల లక్ష్మయ్య, బొజ్జ రమేష్, ధామ్ కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రా కదలిరా ఆళ్లగడ్డ కు పోదాం..

జనవరి 9న లక్షలాదిగా తరలి రండి..!

– సీనియర్ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ నాయకుడు తాతిరెడ్డి తులసిరెడ్డి పిలుపు.

నంద్యాల ప్రతినిధి. జనవరి 6. జనవాహిణి న్యూస్.మన రాష్ట్రం బాగుపడాలన్న, అభివృద్ధి చెందాలన్నా , సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, రైతులు కర్షకులు సుఖంగా జీవించాలన్న, అన్ని సామాజిక వర్గాలకు అభివృద్ధి ఫలాలతోపాటు మేలు జరగాలన్న తెలుగుదేశం పార్టీ 2024లో అధికారంలోకి రావాలి. నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంతో పాటు ఏడు మంది ఎమ్మెల్యేలను పార్లమెంటు సభ్యుని మనమందరం కష్టపడి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. మన ప్రియతమ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలి. నాలుగు దశాబ్దాలుగా ప్రజాభిమానం కొనసాగుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ కి బలం కార్యకర్తలు. అదేవిధంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు సంచలనాత్మకమైనటువంటి రాజకీయ నినాదమైన తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా, ఈ ఒక్క నినాదం ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మట్టికరిపించింది. అదేవిధంగా ఆళ్లగడ్డ సభకు 9వ తేదీన లక్షలాదిగా తరలిపోదాం. జగన్ రెడ్డి రాక్షస పాలనకు అంతం పలుకుదాం. జగన్ రెడ్డిని సొంత పార్టీ నేతలే విశ్వసించడం లేదు తెలుగుదేశం పార్టీలో చేరడానికి చాలామంది వైసిపి నేతలు రాష్ట్రవ్యాప్తంగా క్యూ కడుతున్నారు. ఈ విషయాలన్నీ మనం రోజు మీడియా ద్వారా చూస్తూనే ఉన్నాం. అందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ లక్షలాదిగా తరలి ఆళ్లగడ్డ సభకు పోయి జయప్రదం చేద్దాం.

ప్రజల్లోకి చొచ్చుకుపోండి...ప్రజలకు కేంద్ర పథకాలు వివరించండి.

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరిని కలిసిన అభిరుచి మదు.

నంద్యాల ప్రతినిధి. జనవరి 6. జనవాహిణి న్యూస్.ప్రజల్లోకి చొచ్చుకొని పోయి కేంద్ర పథకాలు ప్రజలకు వివరిస్తామని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ప్రకటించడంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నీ గౌరవపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తులో భాగంగా రాష్ట్రంలో బీజేపీకి అయిదు సీట్లు దక్కవచ్చనే ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు ఆదేశం మేరకు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల్లోకి చొచ్చుకొని పోయి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ కార్యకర్తలతో కలిసి కేంద్ర పథకాల కరపత్రాలను ప్రజలకు అందించాలని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఎక్కడ ఉన్నా పాత, కొత్తవారితో కలుపుకొని పోయి ప్రచారాలు ముమ్మరం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దల సలహాలు సూచనలు పాటిస్తూ కలిసి కట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు. నేటి నుంచి ప్రచారాలకు స్వీకారం చుడుతామని, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారాలకు రావాలని పిలుపునిచ్చారు.

జిల్లా కోర్టు భవన సముదాయం పది ఎకరాల స్థల సేకరణ

జిల్లాలో రోడ్ల నిర్మాణం కోసం 400 కోట్లు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 6 (జనవాహిని న్యూస్):జిల్లా కోర్టుకు స్థలం, భవన సముదాయానికి కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శనివారం వికారాబాద్ జిల్లా కోర్టుసముదాయంలోని బార్ అసోసియేషన్ నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి సభాపతి విచ్చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఆయనను శాలువాలు, పూల బొక్కెలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తన దృష్టికి వచ్చిన జిల్లా కోర్టుకు సంబంధించిన భూ సమస్య ను పరిష్కరించే దిశగా ప్రస్తుతం నీటిపారుదల శాఖ వినియోగించుకుంటున్న క్యాడ్ స్థలాన్ని కోర్టు అవసరాల కోసం కేటాయించడానికి జిల్లా యంత్రానికి సూచిస్తామని తెలిపారు. బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు జిల్లా కోర్టు సముదాయానికి పది ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు స్థల పరిశీలన చేపడుతామని ఆయన అన్నారు. జిల్లాను అధిక నిధులను కేటాయించి అభివృద్ధి దిశగా పనిచేస్తానని ఆయన తెలిపారు. జిల్లాలోని రోడ్ల నిర్మాణాలకు గాను 400 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గతంలోనే పర్యాటక అభివృద్ధికి గాను 225 కోట్లు నిధులు మంజూరి చేయడం జరిగిందని, 25 కోట్లతోనే పనులు చేపట్టారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.నా జీవితం మీకు అంకితం.. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్లి నా జీవితం మీకు అంకితం.. మీ కష్టసుఖాల్లో నేనుంటా అని సభాపతి తెలిపారు. మీ మన్ననలను పొందుతా.. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం 6 గ్యారెంటీలను అర్హులైన ప్రజలందరికీ చేరుస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలను నెరవేరుస్తూ సమస్యల పరిష్కార దిశగా అందరినీ భాగస్వాములను చేస్తూ ముందుకు వెళ్తానని

ఆయన పేర్కొన్నారు. కోటిపల్లి ప్రాజెక్టులో బోటింగ్ సౌకర్యం కల్పించడం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కోటిపల్లి ప్రాజెక్టుకు రోడ్డు సౌకర్యాన్ని మెరుగుపరుస్తామని ఆయన తెలిపారు.సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, తెలంగాణ బార్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబర్ అనంతసేన్ రెడ్డి, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు బసవరాజ్, గోవర్ధన్ రెడ్డి, యాదవ రెడ్డి, సంపూర్ణ ఆనంద్, మాధవరెడ్డి మహమ్మద్ రఫీ లతో పాటు ఇతర న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సి.ఎన్. సి.ఓ.ఎ. లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

పెద్దపల్లి:రామగిరిబీ (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

అర్జీ 3 %ఉ% ఏ.పీ.ఏ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శని వారం స్థానిక సి.ఎన్. సి. ఓ.ఏ. క్లబ్ నందు అర్జీ 3 ఏరియా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. అలివేణి సుధాకర రావు జీ.ఎం ఏ .పీ. ఏ శ్రీమతి కే.విజయలక్ష్మీ వెంకటేశ్వర్లు గార్ల అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా లిడైరెక్టర్ ఆపరేషన్స్ గారి సతీమణి శ్రీమతి కళ్యాణి ఎన్. వి.కే.శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్ %ఉ% ప్లానింగ్ గారి సతీమణి శ్రీమతి జీ. సునీత వెంకటేశ్వర రెడ్డి లు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, పూజా కార్యక్రమాలతో వేడుకలను ప్రారంభించారు ఈ వేడుకల్లో భాగంగా తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా సంక్రాంతి లక్ష్మి, వివిధ రకాల బొమ్మలు, భోగి మంటలు, బతుకమ్మ, సమ్మక్క సారలమ్మ జాతర, వినాయకుడు, శివుడు , సింగరేణి తల్లి నమూనాలతో పాటు వివిధ రకాల బొమ్మలతో ఏర్పాటు చేసిన బొమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. వన్యప్రాణులను సంరక్షించడం తో పాటు పల్లె వాతావరణం అనే వివిధ రకాల అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు ఈ సందర్భముగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలుగు ప్రజలు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించే వేడుకల్లో బొమ్మల కొలువు అతి ముఖ్యమైనదని, ఇది పూర్వీకులు మనకు ఇచ్చినటువంటి మంచి సాంప్రదాయమని బొమ్మల కొలువు అనేది తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేయడమే కాకుండా భవిష్యత్ తరాల వారికి కూడా పరిచయం చేయడానికి ఉపయోగపడుతుందని తద్వారా సంస్కృతి సాంప్రదాయాలు ఎప్పటికీ కాపాడబడుతాయని ప్రస్తుతం ఉన్నటువంటి రోజువారి బిజీ జీవితాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి వేడుకలను సద్వినియోగం చేసుకుంటూ మన పిల్లలను పాల్గొనేలా ప్రోత్సహించాలని అన్నారు.ఇందులో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సింగరేణి తల్లి, మసీద్, చర్చి నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి అని తెలియజేశారు. భిన్నత్వం లో ఏకత్వం అనే నినాదం తో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు చాలా బాగుందని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు సహకరించిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మన సాంప్రదాయ లను తెలియజేసే స్టాల్స్ విజేతలను ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు. ఈ బొమ్మల కొలువు ను అర్జీ-3 జీ.ఎం శ్రీ ఎన్. సుధాకర రావు, ఏ.పీ. ఏ జీ.ఎం శ్రీ కే. వెంకటేశ్వర్లు లు సందర్శించారు ఈ కార్యక్రమంలో రెస్క్యూ జీ.ఎం సతీమణి శ్రీమతి ఎస్. పద్మ వెంకటేశ్వర్లు,లేడీస్ క్లబ్ కార్యదర్శి సి.హెచ్. గీతా రాణి, సంయుక్త కార్యదర్శి హరిణి, ట్రే జరర్ ప్రసన్న,కమిటీ సభ్యులు లావణ్య, నిఖిత , కోమలి లతో పాటు ఇతర ఏరియాల క్లబ్ సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమైన చర్య.

నంద్యాల ప్రతినిధి. జనవరి 6. జనవాహిణి న్యూస్. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు గత 26రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న విషయం విధితమే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల వేతనాలు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం 26,000 వేల రూపాయలు చెల్లించాలని అలాగే రిటైర్మెంట్ తర్వాత 5 లక్షల రూపాయలు గ్రాటిటీ ఇవ్వాలని తదితర న్యాయ సమ్మతమైన డిమాండ్ల కొరకు ఆందోళన చేస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను అత్యవసర సర్వీసుల కిందకు తెస్తూ జీవో నెంబర్2 ను విడుదల చేయడం దుర్మార్గమైన చర్యని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్.టియు ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శంకర్, జిల్లా కోశాధికారి చౌడప్ప, పిడిఎస్.యు జిల్లా అధ్యక్షులు రఫీ, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రజాస్వామ్య విలువలను పౌరుల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తూ నియంతల వ్యవహరిస్తున్నాడని దీనిని అన్ని కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండించాలని అంగన్వాడీలకు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలను ఇకనైనా మానుకోవాలని లేనిచో భవిష్యత్తులో జరగబోయే

ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి రాజకీయ సమాధి కడతారని హెచ్చరించారు.

టెక్నాలజీతో న్యాయం మరింత చేరువ: సీజేఐ

రాజ్‌కోట్: ఆధునిక సాంకేతికత సాయంతో న్యాయాన్ని అందరికీ ప్రజాస్వామ్యయుతంగా చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్టు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ వెల్లడించారు.శనివారం గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో నూతన జిల్లా కోర్టు భవనాన్ని ఆయన ప్రారంభించారు. కృత్రిమ మేధతో పని చేసే టెక్స్ట్ టు స్పీచ్ 'కాల్-ఔట్' సిస్టమ్‌ను, ఈ-ఫైలింగ్ 3.0 ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించారు. జిల్లా కోర్టుల ఆవశ్యకతను ఈ సందర్భంగా నొక్కిచెప్పారు.న్యాయం కోసం ముందుగా అక్కడికే వస్తారని గుర్తు చేశారు. పౌరుల హక్కుల సాధనకు జిల్లా కోర్టులే పునాదిరాళ్లన్నారు. ''ద్వారకలోని సోమ్‌నాథ్ ఆలయం, పూరీలోని జగన్నాథాలయంపై ఉండే ధ్వజం న్యాయవాదులు, న్యాయమూర్తులు, పౌరులందరినీ కలిపి ఉంచే మానవత్వానికి ప్రతీక. అలాంటి మానవత్వానికి రాజ్యాంగమే రక్ష'' అని సీజేఐ వ్యాఖ్యానించారు.

సౌర వెలుగుల దిశగా సింగరేణి

- దేశవ్యాప్తంగా ప్లాంట్లు నెలకొల్పేందుకు సిద్ధమవుతున్న సంస్థ
-రాష్ట్రంలో జలాశయాలు, కాలువలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటు
-మూడు నెలల్లో 76 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు పూర్తి
-సింగరేణి థర్మల్, సోలార్‌పై సమీక్షలో చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్

హైదరాబాద్/ సింగరేణి(కొత్తగూడెం): దేశ వ్యాప్తంగా సోలార్ ఎనర్జీ ప్లాంట్లు నెలకొల్పడానికి సింగరేణి సంస్థ సిద్ధమవుతోంది. సింగరేణి బొగ్గు ఉత్పత్తితోపాటు ఇప్పటికే థర్మల్ విద్యుత్కేంద్రాలు, సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసిన సంగతి విదితమే. సంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించడానికి ఇతర రాష్ట్రాల్లో సౌర ఇంధన ప్రాజెక్టులు చేపట్టాలని సంస్థ సీఎండీ ఎన్.బలరాం అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లోని సింగరేణి కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.రాజస్తాన్, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో సౌర ఇంధ న రంగంలో వాణిజ్య ప్రాజెక్టులు చేపట్టడానికి అధ్య యనం చేయాలని, వీలైతే సంయుక్త భాగస్వామ్య ప్రాజెక్టు (జాయింట్ వెంచర్)లు చేపట్టాలని ఆదే శించారు. దీనిపై త్వరలోనే అధికారుల బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ ఏడాది సింగరేణిలో ప్రారంభించే నాలుగు కొత్త గనులతో పా టు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరికొన్ని బొగ్గు బ్లాకుల సాధనకు కృషి చేస్తామని బలరామ్ తెలి పారు. ఒడిశాలో చేపట్టిన నైనీ బ్లాక్ చివరి దశ అను మతులకు ఆ రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసర మని చెప్పారు.
ఈ విషయంలో ఒడిశా ముఖ్యమంత్రితో చర్చించేందుకు డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఈనెల మూడో వారంలో భువనేశ్వర్ వెళ్లనున్నట్లు తెలి పారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని అధికారు లను ఆదేశించారు. మొదటి దశలో సింగరేణి నిర్దే శించుకున్న 300 మెగావాట్ల సౌర ఇంధన ప్లాంట్లలో ఇంకా పూర్తి చేయాల్సిన 76 మెగావాట్ల ప్లాంట్లను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సోలార్ ప్రాజెక్టులకు పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జలాశయాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు కాలువలపైనా ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

ఆకాశమే హద్దుగా ఆర్.జి.యం పాఠశాల క్రీడా సంబరాలు.

నంద్యాల ప్రతినిధి. జనవరి 6. జనవాహిణి న్యూస్.స్థానిక నంద్యాల పట్టణ శివారులోని ఆర్.జి.యం అంతర్జాతీయ పాఠశాలయందు 9వ క్రీడా దినోత్సవం ఆకాశమే హద్దుగా జరిగింది. క్రీడా దినోత్సవం ముఖ్యఅతిథి బ్యాట్మింటన్ క్రీడాకారుడు అర్జున అవార్డు గ్రహిత చేతన్ ఆనంద్ గారు చేతుల మీదుగా ఒలింపిక్ టార్చ్ తో ప్రారంభించడం జరిగింది. ఒలింపిక్ టార్చ్ వెలిగించిన తర్వాత అక్షయ, మహిమ సాధన మరియు ఉజ్వల హౌస్ లు చేసిన మార్చ్ పాస్ట్, అలాగే విద్యార్థులలో సేవా దృక్పదం, విపత్తు నిర్వహణ కోసం రెడ్ క్రాస్ సంస్థ వారి శిక్షణతో చేసిన మార్చ్ పాస్ట్, ఎన్.సి.సి బాయ్స్ వింగ్ ఆఫ్ కర్నూలు బెటాలియన్, మార్స్ పాస్ట్ చేసారు (వీటికి రెడ్ క్రాస్, ఎన్.సి.సి ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నాము), పాఠశాల విద్యార్థులను నాలుగు హౌసులుగా అక్షయ, మహిమ, సాధన మరియు ఉజ్వలగా విభజించి. ముందుగా వీరికి వారి వారి హౌసులతో పోటీ నిర్వహించి ఇతర హౌసులతో పోటీ నిర్వహణ జరిగింది. విద్యార్థులను వయస్సు అనుగుణంగా కబ్స్, సబ్ జూనియర్స్, జూనియర్స్ మరియు సీనియర్స్ అని నాలుగు కేటగిరీలుగా విభజించి దాదాపుగా 127 అథ్లెటిక్ ఈవెంట్స్ మరియు గేమ్స్ నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ జి.గాయత్రి గారు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు కూడా సమప్రాధాన్యం కలిపించాలనే ఉద్దేశ్యంతో పాఠశాల సమయంలో 20శాతం క్రీడలకు కేటాయించామన్నారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపుటకు, పోటీ తత్త్వం పెంచుటకు ప్రతి సంవత్సరం ఇలాంటి స్పోర్ట్స్ మీట్స్ నిర్వహిస్తున్నాం. మరియు నవంబర్ 2023 లో సీబీఎస్ఈ సౌత్ జోన్ క్లస్టర్ స్పోర్ట్స్ మీట్ లలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రాష్ట్రాలలో జరిగిన క్రీడా పోటీలకు హాజరై తమ ప్రతిభను చూపించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "బ్యాట్మింటన్ క్రీడాకారుడు అర్జున అవార్డు గ్రహిత చేతన్ ఆనంద్" గారు మాట్లాడుతూ మనిషికి మానసిక ఆనందం, శారీరక దృఢత్వం కోసం క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని, క్రీడాకారులకు ఉన్న ప్రత్యేకత ఏమిటంటే దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చుటలో ముందు స్థానంలో క్రీడాకారులు ఉంటారని. విద్యార్థుల్ని క్రీడా రంగంలో కృషి చేయాలని సూచించారు.మీకు నచ్చిన దానిలో రాణించాలని, మొబైల్స్ తో, జాగ్రతగా వ్యవహరించాలని. ప్రతి ఒక్కరు మంచి ఆహారంతో, ఆరోగ్యంతో ఉండాలంటే క్రీడలు చాల అవసరమని మంచి విద్యార్థులుగా విద్యాపరంగా, క్రీడాపరంగా ఎదగాలని తెలియజేశారు. విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ యం.శివరామ్ గారు మాట్లాడుతూ దాదాపు గా 3ఎకరాల క్రీడా స్థలంతో పాఠశాల ఉందని, అన్ని క్రీడలకు అనువైన సింథటిక్ కోర్ట్ లను రాబోయే సంవత్సరంలో నిర్మిస్తామని అలాగే విద్యాపరంగా జూనియర్ ఇంటర్ సీనియర్ ఇంటర్ వారికి మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాయలసీమలోనే మొట్ట మొదటి సారిగా రేసోనేన్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని రాబోయే సంవత్సరంలో ఈ సంస్థ ఆధ్వర్యములో విద్యను అందించడం జరుగును. తరువాత కార్యక్రమంగా ట్రాక్ ఈవెంట్స్, ఫీల్డ్ ఈవెంట్స్, గేమ్స్ లలో విజేతలకు ట్రోపిలు, మెడల్స్ ముఖ్య అతిథి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు విస్తృతమైన ప్రదర్శన తో అలరించారు. 2023-24 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ చాంఫియన్ గా నిలిచిన హౌస్. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర బృందం పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

నంద్యాల పట్టణంలోని 6వ వార్డ్ లో పెన్షన్ దారులకి వైఎస్సార్ పెన్షన్ కానుక.

నంద్యాల ప్రతినిధి. జనవరి 6. జనవాహిణి న్యూస్. ఎమ్మెల్యే శిల్పా రవి అన్న ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలోని 6వ వార్డ్ లోని పెన్షన్ దారులకి వైఎస్సార్ పెన్షన్ కానుక ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మొత్తం 6వార్డ్ లోని అర్హులైన 641మంది అవ్వాతాతలకు, అక్కాచెల్లెమ్మలకు,
దివ్యాంగులకు నా కుటుంబ సభ్యులైన సచివాలయం వెల్ఫేర్ మరియు వాలంటీర్ల ద్వారా పెన్షన్ ను నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అందించడం జరిగింది.

అలానే ఏ ప్రభుత్వం చెయ్యని విధంగా, వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దశల వారిగా పెన్షన్ ను పెంచుతూ ఈ సంవత్సరం నుండి ప్రతి నెల 3వేల రూపాయలను నేరుగా ఇంటి వద్దకే వచ్చి అందించడం కూడా జరుగుతుంది.

గతంలో చేపట్టిన పథకాలు కొనసాగించాలి

ఇచ్చిన హామీలతో పాటు రైతు సంక్షేమం సాగాలి
కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీమంత్రి వేముల సూచన

నిజామాబాద్,జనవరి6 ఎన్నికల హామీలో లేని అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అందుకే వ్యవసాయానికి కెసిఆ÷– పెద్దపీట వేశారని అన్నాఉ. రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. దీనిని కొనసాగించి మరింత పక్కాగా ముందుకు తీసుకుని వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని నిరూపించేలా 24గంటల ఉచిత విద్యుత్‌ను ఇకముందు కూడా అందించాలని అన్నారు. రైతులను కదిలిస్తే కెసిఆర్ ప్రభుత్వ చిత్తశుద్ధి తెలిసి వస్తుందని అన్నారు. 24 గంటల కరెంట్, రైతుబంధు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వలేకపోతు న్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించి, ఆదుకున్న ఘనత నాటి సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతుల కళ్లలో వెలుగులు చూడాలన్న లక్ష్యంతో కేసీఆర్ పనిచేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంటు కష్టాలు తప్పవన్న ఆంధ్ర పాలకుల విమర్శలకు దీటుగా 24గంటల ఉచిత కరంటు ఇచ్చామన్నారు. రైతాంగానికి కరంటు సమస్య తలెత్తకుండా సబ్‌స్టేషన్లు పటిష్టం చేశామని వెల్లడించారు. మరిన్ని నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు కూడా ప్రాతిపాదనలు పంపినట్లు చెప్పారు. పారిశ్రామిక, విద్య, వైద్యం వంటి అన్నిరంగాల అభివృద్ధికి ప్రణాళికలతో ముందుకు వెళ్లామని వేముల అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, తాము అమలు చేసిన రైతు సంఓఏమ విధానాలు కొనసాగించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతుబంధు,రైతుబీమా, నిరంతర విద్యుత్ పథకాలతో తెలంగాణలో రైతులకు తిరుగులేకుండా పోయిందని అన్నారు. రైతు సంక్షేమానికి కేసీఆర్ అధిక నిధులు వెచ్చించారని అన్నారు. గతంలో ఇలా కార్యక్రమాలు జరిగిన దాఖలాలు లేవన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించింది నిజం కాదా అని తెలిపారు. సబ్బండ కులాల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేశారని వేముల అన్నారు. గొల్ల కుర్మలు ఆర్థికంగా ఎదుగాలన్న సంకల్పంతో సబ్సిడీపై గొర్రెలు, ఏడాది పాటు ఉచిత దాణాను అందిస్తూ వచ్చామని అన్నారు. గీత కార్మికులు, మత్స్య కార్మికులు, చేనేత కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించామన్నారు. ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రబుత్వం కూడా కొనసాగించాలని అన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో మాత్రమే రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాని ఎమ్మెల్యే అన్నారు. రైతుబంధు అన్నది కేవలం తెలంగాణలో మాత్రమే అందుతున్న కార్యక్రమమని అన్నారు. దాదాపు 50వేల కోట్లు అందచేస్తున్న ఘనత కెసిఆర్‌దని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, వ్యవసాయ పెట్టుబడి కొరకు ఎకరాకు రూ.పది వేల సహాయం, మిషన్ కాకతీయ ద్వారా సాగునీరు అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రమాద బీమా సదుపాయం ద్వారా ఐదు లక్షల నగదు మృతుడి కుటుంబానికి అందించామని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని అన్నారు. అధికాం చేపట్టిన కాంగ్రెస్ పా÷–టీకి ఇవన్నీ కనిపించడం లేదా అని అన్నారు.

గ్రామస్థాయి ప్రణాళికలతో సాగాలి !

నినాదాలు కాకుండా విధానాలు పటిష్టం చేయాలి - గ్రామీణ అర్థిక వ్యవస్థ బలోపేతంతోనే సమస్యలకు చెక్

న్యూఢిల్లీ,జనవరి6:మన విధానాలు మారాలి. ప్రణాళికలు మారాలి. ప్రజలు ఎప్పుడూ దరఖాస్తులతో ప్రభుత్వం దగ్గరకు రాకుండా నిరంతరాయంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్.. అన్న నినాదాలు తప్ప గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగుచేసే కార్యక్రమాలు అమలు కావడం లేదు. నేలవిడిచి సాము చేసే పథకాలతో దేశం ఆర్థికంగా కుంగిపోతోంది. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకుని.. సమీక్షించే తీరిక పాలకులకు ఉండడం లేదు. దేశం బలపడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ధి చెందాలి. వ్యవసాయం బలపడాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలు పెరుగుతాయి. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ధ వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా...గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు.గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా సర్పంచ్‌ను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడం తో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. సర్పంచ్ లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం అందిస్తుంది. గ్రామాలకు నేరుగా నిధులు విడుదల చేస్తున్నా అవి వారికి చేరడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్ధకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పేపర్లలో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ..ఇందుకు అపరిశుభ్రతే కారణమని ప్రజలు గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ముగురు నీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. నిజానికి కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో జోరుగా దీనిపై శ్రద్ధ పెడుతున్నా లక్ష్యాన్ని మాత్రం సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తా చెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి.

ఎస్మాకు భయపడేది లేదు

మరో నెలయితే మీరే ఉండరు– అంగన్‌వాడీల విస్పష్ట ప్రకటన

విజయవాడ,జనవరి6:అంగన్వాడీల సమ్మెపై ఏపీ ప్రభుత్వం ఎస్మా ప్రయోగిస్తూ జీవో జారీ చేసింది. ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడాన్ని అంగన్వాడీలు తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు మాట్లాడుతూ.. 26 రోజులుగా సమ్మె చేస్తున్నామని.. ప్రభుత్వానికి తాము గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మాకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తాము వేతనాలు, హక్కుల కోసం పోరాడుతున్నామన్నారు. అంగన్వాడీలకు అత్యవసర సర్వీసులు వర్తించవన్నారు. ఫౌష్టికాహారం గర్భిణీలకు ఎంత అవసరమో అంగన్వాడీలకు అంతే అవసరమన్నారు.

ఆరు నెలల పాటు నిరసనలు, ధర్నాలు చేయవద్దని చెప్పడానికి మీరు ఆరు నెలలు ప్రభుత్వంలో ఉండాలి కదా. మాకు ఆరునెలల సమయం.. మహా అయితే నెల రోజుల పాటు మీరు అధికారంలో ఉంటారు. మీ ఎస్మాలకు భయపడేది లేదు.. మా సమ్మె ఆగదు... అవసరమైతే లీగల్‌గానే ఎదుర్కొంటాం. ప్రభుత్వం చర్చలకి పిలవాలి.. మా వేతనాల సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తాం. రేపు రాష్ట్ర వ్యాప్తంగా జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన తెలుపుతాం అని యూనియన్ నేతలు స్పష్టం చేశారు.

ఎస్మా ప్రయోగం దారుణం

వెంటనే చర్చలు చేసి పరిష్కరించాలి
సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్

విజయవాడ,జనవరి6:అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం–2 జారీ చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండించింది. తక్షణమే జివో ను ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పత్రికా ప్రకటన విడుదల చేశారు. 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్‌వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నిషేదిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమన్నారు. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం అభ్యంతరకరమైనదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మోడీ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నదని ఆగ్రహించారు. ఇదే వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, పార్టీలు, ప్రజాతంత్ర వాదులు ఖండించవలసిందిగా సిపిఐ(యం) విజ్ఞప్తి చేసింది. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు అండగా నిలబడవలసిందిగా ప్రజలకు సిపిఐ(యం) విజ్ఞప్తి చేసింది.

'ఫొటో సెషన్‌కు సమయం ఉంది..

– మణిపూర్ పరిస్థితి ఏంటీ?'

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఫొటోలు దిగడానికి ఉ?న్న సమయం.. హింస చెలరేగిన మణిపూర్‌లో పర్యటించడానికి లేదుని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దుయ్యబట్టారు.శనివారం ఖర్గే ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ప్రధానిమోదీ లక్ష్యద్వీప్ పర్యటనపై ఖర్గే విమర్శలు గుప్పించారు.ఒకవైపు మణిపూర్‌లో దురదృష్టవశాత్తు రెండు వర్గాల మధ్య హింస చెలరేగితే, మరోవైపు ప్రధాని మోదీ మాత్రం బీచ్‌లో సాహస క్రీడ ఆడుతూ.. ఫొటో సెషన్ నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా ముందు ఫొటోలకు పోజులు ఇస్తారని ఎద్దేవా చేశారు. ముందు దేవుడి దర్శనంలా ఎక్కడికి వెళ్లినా ప్రధాని మోదీ ఫొటోలే కనిపిస్తాయని మండిపడ్డారు. ఇటువంటి పెద్దమనిషి.. ఎందుకు మణిపూర్‌కు వెళ్లడం లేదు? అని సూటిగా ప్రశ్నించారు.ఖర్గే వ్యాఖ్యలను బీజేపీ కేంద్ర మంతి గిరిరాజ్ సింగ్ ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను గందరగోళానికి గురిచేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీవాళ్లు మణిపూర్‌కు కేవలం రాజకీయ విహారయాత్రకు మాత్రమే వెళ్లారని అన్నారు. ప్రధాన మంత్రి మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా.. మణిపూర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి? చేస్తున్నారని తెలిపారు.

నమాజ్‌లోనే ప్రాణాలు విడిచిన మస్జిద్ ఇమామ్..

– కన్నీళ్లు తెప్పిస్తున్న వీడియో
–నమాజ్‌లోనే ప్రాణాలు విడిచిన మస్జిద్ ఇమామ్.. కన్నీళ్లు తెప్పిస్తున్న వీడియో

నమాజ్ స్థితిలో ఉండగానే ఆకస్మికంగా మృతిచెందిన మస్జిదు ఇమామ్ వీడియో ఒకటి కన్నీళ్లు తెప్పిస్తోంది. ఇండోనేషియా మస్జిదులో జరిగిన ఈ ఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఫజర్ నమాజు చేయిస్తున్న మస్జిద్ ఇమామ్ సజ్దాలోకి వెళ్లి తిరిగి లేవలేదు. నిర్జీవంగా పడిపోయారు. విషయాన్ని గమనించిన వెనుకున్నవారు ఆందోళన చెందలేదు. వెనుక నిల్చున్న మరో వ్యక్తి ముందుకొచ్చి నమాజు చేయించారు.నమాజును మాత్రం అర్ధాంతరంగా ముగించలేదు. ముస్లిములు నమాజును ప్రాణానికి మిన్నగా ప్రేమిస్తారని ఈ ఘటన రుజువుచేస్తుంది. ఇస్లామ్ చరిత్రలో ఇలాంటి ఘటనలు చాలానే జరిగాయి. ఖలీఫా హజ్రత్ ఉమర్ నమాజు చేయిస్తుండగా ఆయనపై ఖడ్గంతో దాడి జరిపారు. ఆయన నమాజ్ స్థితిలోనే కుప్పకూలిపోయారు. వెనుకున్న వారెవరూ భయభ్రాంతులకు గురవ్వలేదు. ఉమర్ వెనుక నిల్చుని ఉన్న అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ముందుకొచ్చి మిగతా నమాజును పూర్తిచేసిన పిదప జరిగిన దాడిని గురించి ఆరాతీశారు.

నేను కాలారామ్ దేవాలయంలో హారతి ఇస్తా: ఉద్ధవ్

అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠకు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. జనవరి 22న జరిగే ఈ మహత్తర కార్యక్రమానికి హాజరు కావల్సిందిగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్..దేశవ్యాప్తంగా ప్రముఖులకు ఆహ్వానాలు పంపుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా 6,000 మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది. అయితే చాలా మంది నేతలకు ఆహ్వానం అందలేదు. వీరిలో శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే కూడా ఒకరు.తనకు ఇంకా ఎలాంటి ఆహ్వానం అందలేదని ఠాక్రే ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. తాజాగా ఉద్ధవ్ తన తల్లి జయంతి సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రామమందిర ఆలయం ప్రారంభోత్సవం రోజే తనతోపాటు తన పార్టీ నేతలు నాసిక్‌లోని కాలారామ్ ఆలయానికి వెళ్లి అక్కడ గోదావరి నది ఒడ్డున మహా హారతి నిర్వహించనున్నట్లు చెప్పారు. తనకు శ్రీరాముని దర్శనం కావాలని అనిపిస్తే అయోధ్యను సందర్శిస్తానని పేర్కొన్నారు.అయోధ్య రామ మందిర నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపన గర్వించదగ్గ విషయమని, ఆత్మగౌరవానికి సంబంధించినదని తెలిపారు.

ఆ రోజు (జనవరి 22) సాయంత్రం 6.30 గంటలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సానే గురూజీ నిరసనలు చేసిన కాలారామ్ సదర్శించి గోదావరి నది ఒడ్డున మహా హారతి నిర్వహిస్తాం" అని ఠాక్రే చెప్పారు. కాగా రామజన్మభూమి ఉద్యమం కోసం 'శివసేన' సుదీర్ఘ పోరాటం చేసిందని గతవారం ఉద్ధవ్ తెలిపిన విషయం తెలిసిందే.

అంగన్‌వాడీల సమ్మెపై ఉక్కుపాదం

ఎస్మా ప్రయోగిస్తూ ఉత్తర్వులు జారీ
ఆరు నెలలపాటు సమ్మె నిషేధిస్తూ ఆదేశాలు

అమరావతి,జనవరి6 సుమారు నెల రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల ఉద్యమంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. వారిపై ఎస్మా ప్రయోగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆరునెలల పాటు ఎలాంటి సమ్మెలు, ఆందోళనలు చేయొద్దని ఆదేశాల్లో పేర్కొంది. సమస్యల పరిష్కారం కోసం గత 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై జగన్ సర్కార్ ఉక్కుపాదం మోపింది. అంగన్వాడీల సమ్మెపై సర్కార్ ఎస్మా అస్త్రాన్ని ప్రయోగించింది. అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారిని అత్యవసర సర్వీసు కిందకు తీసుకొస్తూ జీవో జారీ చేసింది. ఆరు నెలలు పాటు సమ్మె నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీల సేవలు అత్యవసర సర్వీసులు కిందకు రానప్పటికీ... వారిని అత్యవసర సర్వీసుల కిందకు ప్రభుత్వం తీసుకువచ్చింది.

ఈ మేరకు జీవో నంబర్ 2ను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. 2013 జాతీయ ఆహార భద్రత చట్టంలోని సెక్షన్ 39 కింద అంగన్వాడీలు అత్యవసర సర్వీసులు కిందకు వస్తారని సర్కార్ పేర్కొంది. 1971 అత్యవసర సేవల నిర్వహణ చట్టం కింద సమ్మెను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి సమ్మెను కొనసాగిస్తే అంగన్వాడీలను డిస్మిస్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. సమ్మెలో ఉన్నవారిపై ప్రాసిక్యూషన్‌కు అవకాశం ఉంటుంది. సమ్మె చేసిన వారికి ఆరు నెలలు జైలు శిక్ష, సహకరించిన వారికి ఏడాది జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

గత కొన్ని రోజులుగా అంగన్వాడీలతో ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు జరపింది. పలు డిమాండ్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే అన్ని డిమాండ్ పరిష్కారం వరకు సమ్మె ఆపేది లేదని అంగన్వాడీలు స్పష్టం చేశారు. జీతాల పెంపు, గ్రాట్యుటీపై పట్టుబడుతూ అంగన్వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. జీతాల పెంపు, గ్రాట్యుటీ పెంపుతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 26 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారు. వారితో దఫదఫాలుగా చర్చలు జరిపిన ప్రభుత్వం వారి డిమాండ్లపై క్లారిటీ ఇవ్వలేకపోయింది. ఆర్థికంగా ప్రభావం పడని వాటికి ఓకే చెప్పింది కానీ జీతాల పెంపుపై వారికిహామీ ఇవ్వలేదు. అందుకే అంగన్‌వాడీ వర్కర్లు సమ్మె విరమించడం లేదు.

ప్రభుత్వం చర్చలు జరిపినా, బెదిరించినా సమ్మె విరమించడం లేదని ఇప్పుడు అంగన్‌వాడీల సేవలను అత్యవసర సర్వీసు కిందకు తీసుకొస్తూ జీవో రిలీజ్ చేసింది. అంతే కాకుండా ఇలాంటి సర్వీసుల్లో ఉన్న వారు ఆరు నెలల పాటు సమ్మెలు చేయకూడదని ఎస్మాని ప్రయోగించింది.

ఈ మేరకు జీవో నెంబర్ 2ను రిలీజ్ చేసింది ప్రభుత్వం. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి సమ్మెలు చేస్తే చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. అంగన్‌వాడీలను డిస్మిస్ చేయవచ్చు.

అంతే కాదు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు కూడా పెట్టవచ్చు. ఈ కేసుల్లో సమ్మెచేసిన వారికి ఆరు నెలలు, సహకరించిన వారికి ఏడాది జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

ఎస్మా ప్రయోగించిన ప్రభుత్వం అంగన్వాడీల జీతాల్లో కూడా కోత పెట్టింది. అంగన్‌వాడీ వర్కర్లు, సహాయకులకు వేతనాల్లో మూడు వేలు తగ్గించి వారి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసింది.

మాతృభాష కోసం నా ప్రాణాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను..

న్యూజిలాండ్ 170 ఏళ్ల పార్లమెంట్ చరిత్రలో అతి పిన్న వయస్కురాలు అయిన సాల్ ఎంపీ హనా–రౌహితి–మాపి–క్లార్క్ ప్రసంగం వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.న్యూజిలాండ్‌లోని తెగలలో మావోరీ భాష దాదాపు అంతరించిపోయింది. న్యూజిలాండ్ హెరాల్డ్ ప్రకారం.. మావోరీ ప్రజల భాషతో పాటు హక్కులను రక్షించడానికి ఈ యువ ఎంపీ పోరాడుతుంది.అయితే, కొన్ని రోజుల క్రితం ఎంపీ హనా రౌహితి పార్లమెంటులో ప్రసంగం చేస్తూ.. మావోరీ భాషలో 'మీ కోసం నా ప్రాణాలను ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని తెలియజేయడంతో పాటు మీ ప్రాణాలను రక్షించడానికి కూడా నేను సిద్ధంగా ఉన్నాను' అని పేర్కొనింది. మావోరీ తెగకు చెందిన విద్యార్థులు తమ భాషలో చదువుకునే అవకాశం రాకపోవడంతో వారు అభివృద్ధి చెందడం లేదని వాపోయారు. ఇకపై మాతృభాష నేర్చుకోవడానికి మావోలు బాధ పడాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు.

మావోరీ భాషలో హనా ప్రసంగానికి నెట్టింట భారీ స్పందన వచ్చింది. దీంతో ఈ వీడియో ఇన్ స్టా గ్రామ్, ట్విట్టర్, ఫేస్ బుక్ లతో వైరల్‌గా మారింది.ఇక, 21 ఏళ్ల ఈ యువ ఎంపీ ఆక్లాండ్– హామిల్టన్ మధ్య ఉన్న హంట్లీ అనే చిన్న పట్టణంలో నివసిస్తుంది. అక్కడ ఆమె మావోరీ కమ్యూనిటీ గార్డెన్‌లో స్థానిక కమ్యూనిటీ పిల్లలకు గార్డెన్ గా ఉన్నారు. హనా మావోరీ గిరిజన హక్కుల సంస్థ నాగ టమాటాలో కూడా సభ్యురాలుగా ఉంది. హనా తనను తాను రాజకీయ నాయకురాలిగా కాకుండా మావోరీ భాషకు రక్షకురాలిగా భావిస్తుంది.. కొత్త తరం మావోరీల గొంతును ప్రపంచ వేదికపైకి తీసుకురావాల్సిన అవసరం ఉందని యువ ఎంపీ హనా రౌహితి పేర్కొనింది.

సముద్రంలో కూలిన విమానం, కూతుళ్లతో పాటు హాలీవుడ్ నటుడు మృతి

హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నటుడు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో పాటు ఇద్దరు కూతుళ్లు కూడా చనిపోయారు. వెకేషన్‌లో బాగంగా హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ ఒలివర్ తన కుటుంబంతో కలిసి గ్రెనడైన్స్‌లోని బెక్వియా ద్వీపం నుంచి సెయింట్ లూసియాకు బయల్దేరారు.విమానం బెక్వియాలో టేకాఫ్ తీసుకుంది. అంతా బాగానే ఉందనుకున్న సమయంలోనే విమానం కరీబియన్ సముద్రంలో ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ సంఘటనలోనే ఒలివర్‌తో పాటు ఆయన ఇద్దరు కుమార్తెలు మడిత, అన్నీక్ ప్రాణాలు కోల్పోయారు. కాగా.. ఈ సంఘటనలో పైలట్ కూడా చనిపోయాడని అధికారులు వెల్లడించారు.విమానం సముద్రంలో కూలిందన్న సమాచారం తెలుసుకున్న కోస్ట్‌గార్డ్ సిబ్బంది వెంటనే అప్రమత్తం అయ్యారు. విమానం కూలిన ప్రదేశానికి చేరుకున్నారు. కాసేపటికే నలుగురి మృతదేహాలను వెలికి తీశారు. జర్మనీ సంతతకి చెందిన ఒలివర్ తన కెరియర్‌లో 60కి పైగా సినిమాలు, టీవీ సీరియళ్లలో నటించారు. ప్రముఖ నటుడు టామ్ క్రూయిజ్ నటించిన వాల్కరీ మూవీలో కూడా ఓ చిన్న పాత్రలో కనిపించారు. కాగా.. ఒలివర్ వయసు ప్రస్తుతం 51 ఏళ్లు. కెరియర్ ఆరభంలో ఒలివర్ సేవ్డ్ బై దిబెల్, ది న్యూ క్లాస్, బేబీ సిట్టర్స్ క్లబ్ సీరియళ్లతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పాపులర్ షో అలారమ్ ఫర్ కోబ్రా–11లో ఒలివర్ రెండు సీజన్లలో నటించారు. హాలీవుడ్ నటుడు ఇద్దరు కూతళ్లతో పాటు చనిపోయినట్లు సెయింట్ విన్సెంట్ అండ్ గ్రెనడీన్స్ పోలీసులు ప్రకటనలో వెల్లడించారు. క్రిస్టియన్ ఒలివర్ తన ఇద్దరు కూతళ్లతో పాటు చనిపోవడంతో విషాద చాయలు అలుముకున్నాయి. పలువురు ప్రముఖులు వీరి మరణం పట్ల సంతాపం తెలుపుతున్నారు.

సంపాదకీయం

పట్టువదలని విక్రమార్కుడిలా

- రేవంత్ పరుగులు !

అన్నం ఉడికిందా లేదా అన్నదానికి ఒక్క మెతుకు పట్టుకుని చూస్తాం.. ఉడికిందో లేదో తెలిసిపోతుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నెలరోజులు పూర్తి చేసుకుంటోంది. నాయకుడంటే ఎలా ఉండాలో మెల్లగా అలవాటు చేస్తున్నారు. దర్పం, డాంబికం లేకుండా ముందుకు సాగుతున్నారు. ఇచ్చిన హామీలు ఎలా నెరవేర్చాలా అన్న తపనతో పనిచేస్తున్నారు. చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. సరిగ్గా డిసెంబర్7న ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నెలరోజుల్లో చేసిన..చేస్తున్న..చేయబోతున్న పనులు.. వ్యవహరిస్తున్న తీరు..శ్రమిస్తున్న తీరు చూశాక, ప్రజల్లో ముఖ్యంగా తెలంగాణ ఏర్పాటు కోసం కొట్లాడిన వారిలో భరోసా కలిగింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మెల్లగా నెరవేర్చే ప్రయత్నం చేస్తున్న తీరును అభినందించాల్సిందే. ఎక్కడా భేషజాలకు పోకుండా రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. ఢిల్లీ పర్యటనలో కావచ్చు..హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో కావచ్చు..తనతోటి సహచర మంత్రులకు విలువను ఇస్తున్నారు. తానే సర్వం అనే డాంబికాలు ప్రకటించడం లేదు. తొలిసారి ఢిల్లీ వెళ్లినప్పుడు డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతుంటే సింపుల్‌గా వింటూ కూర్చున్నారు. తరవాత ఉత్తమ్ కుమార్ రెడ్డితోనూ ఢిల్లీ వెళ్లినప్పుడు ఇలాగే వ్యవహరించారు. కేంద్రమంత్రులను కలిశాక ఉత్తమ్ మాట్లాడు తుంటే సిఎంగా ఉండీ రేంవత్ రెడ్డి పక్కన కామ్‌గా ఉన్నారు. నిజానికి నాయకత్వం అంటే ఇలాగే ఉండాలి. పక్కన వారు చెప్పేది వినాలి. తరవాత ఏదైనా ఉంటే వారిలో వారు మాట్లాడుకోవాలి. నడత లోనూ, నడకలోనూ, తోటివారితో ఉన్నప్పుడు సింపుల్‌గా ఉన్నంత మాత్రాన మన గౌరవానికి వచ్చే భంగం ఏదీ ఉండదు. అహంకారంతో కూడిన అధికారం ఎప్పుడూ ముప్పు తెచ్చి పెడుతుంది. కోటరీని ఏర్పాటు చేసుకుని వారి భజనలకు పొంగిపోతే క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలియదు. ఎంత హుందాగా, సింపుల్‌గా ఉంటే అది పదవికి, దానిని నిర్వహిస్తున్న వారికి గౌరవం ఇనుమడించేలా చేస్తుంది. ఇప్పుడు రేవంత్ కూడా అదే



చేస్తున్నారు. అనేక అంశాల్లో చకచకా నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట మేరకు ఉద్యోగాల భర్తీపై తన చిత్తశుద్ధిని ప్రకటించారు. యూపిపిఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పటిష్టతపై దృష్టి సారించారు. కమిషన్‌ను రాజకీయ చట్రం నుంచి విముక్తం చేసేందుకు సిద్ధం అయ్యారు. అలాగే 2లక్షల ఉద్యోగాల భర్తీని ఏడాదిలోగా పూర్తి చేస్తామని చెప్పారు. మెగా డిఎస్సీతో టీచర్ పోస్టుల భర్తీకి ఆదేశించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూసేసిన స్కూళ్లను పునరుద్ధరించాలని ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యలను వందరోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ధరణిపైనా దృష్టి సారించారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై ఆరా తీస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే..అనేక సమస్యలపై బహుముఖ పోరు సాగుతోంది. గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగా తెలంగాణ అప్పులకుప్పగా మారింది. ఓ వైపు అప్పులను తేర్పగలగాలి. ఇచ్చిన హామీలను నెరవేర్చ గలగాలి. ఈ రెండు లక్ష్యాలతో రేవంత్ ప్రయాణం సాగుతోంది. ఆర్భాటాలకూ,భేషజాలకూ దూరంగా ఉంటూ..ప్రజల్లో కలిసిపోతూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ప్రజాభవన్‌ను ప్రజల దగ్గరకు చేర్చారు. సమస్యలు వినే ప్రభుత్వం వచ్చిందన్న భరోసా కల్పించారు. ప్రగతి భవన్‌కు ముందు ఉన్న ఇనుప కంచెలను పగలగొట్టించి, దాన్ని ప్రజాభవన్‌గా ప్రకటించారు. ప్రగతి భవన్ ప్రజలకు దూరంగా ఉందనే విషయాన్ని తన ఎన్నికల ప్రచార సభలలో పదేపదే చెబుతూ వచ్చినందున..దానిని ప్రజలకు చేరువ చేస్తామన్న హామీని నెరవేర్చుకున్నారు. ఇకపోతే అప్పులపై దృష్టి సారించారు. అసెంబ్లీ వేదికగా శ్వేతపత్రాల ద్వారా ఉన్న అప్పులను, ఆర్థిక పరిస్థితిని ప్రజల ముందుంచారు. మీరు సూచనలుసలహాలు ఇచ్చి, ముందుకు నడవడానికి సహకరించాలని విపక్షాన్ని కోరారు. అయితే అంత సులువుగా వారు ముందుకు రాలేదు. రారుకూడా. రాళ్లను పోగేసి విసరడానికి సిద్ధంగా ఉన్నవారు..తమ తప్పులను అంగీకరించడానికి కూడా సిద్ధంగా లేరని చెప్పారు. అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తేవాలంటే కేంద్ర సహకారం తప్పనిసరి. అందుకనే రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. కేంద్రాన్ని కలసి పరిస్థితిని వివరించారు. రావాల్సిన నిధులను ఇవ్వాలని కోరారు. ఆదుకోవాలని అర్థించారు. ఢిల్లీలో ఉమ్మడి ఎపి భవన్ సమస్యను పరిష్కరించే చర్యలకు ఉపక్రమించారు. త్వరలోనే నవ్య తెలంగాణ భవన్ నిర్మాణం చేపడ తామని ప్రకటించారు. పాత అసెంబ్లీలో మండలి సమావేశాలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. అసెంబ్లీ ముందు ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారిన కంచెలను తొలగించారు. ఇకపోతే అన్నింటికి మించి మెట్రోను విస్తరించే పథకంపై అధ్యయనం చేయడం. శంషాబాద్ విమానాశ్రయం వరకు పొడిగింపుతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అవుటర్ రింగు రోడ్డు, రీజనల్ రింగు రోడ్డు మధ్య ఫార్మా సిటీని విడతల వారీగా జీరో కాలుష్యంతో క్లస్టర్లు గా ఏర్పాటు చేస్తామని అన్నారు. పదవులు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో తనవాళ్లంటూ ఎవరూ ఉండరనీ, పార్టీ కోసం కష్టపడ్డవారిని గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుందని చెప్పేశారు. దీనిద్వారా పదవుల భర్తీలో అర్హులకే అవకాశం అని చెప్పారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల జీతాలు, పెన్షన్లు సకాలంలో ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. దీనిని సమీక్షించిన సిఎం రేవంత్ ముందుగా జీతాలు సకాలంలో పడేలా చేయాలనుకున్నారు. సకాలంలో జీతాలు అందక ప్రభుత్వోద్యోగులు,పెన్షనర్లు ఇబ్బంది పడకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే జీతాల చెల్లింపును గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. జనవరి నెల ఒకటిన ఇవ్వవలసిన జీతాల చెల్లింపును నాలుగో తేదీనాటికి ముగించడం గమనార్హం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు కాస్త అటూ ఇటూగా మొదటి నెలలోనే ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని నెరవేర్చే ప్రయత్నం చేసింది.

పార్లమెంట్ ఎన్నికల వరకు పిసిసి చీఫ్ రేవంతే

అప్పడే మార్చే ఆలోచన లేని కాంగ్రెస్ - ఎన్నికల్లో ఎక్కువ ఎంపి సీట్లు సాధించడమే లక్ష్యం

న్యూఢిల్లీ,జనవరి6

పిసిసి అధ్యక్షపదవి విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఇప్పుడే తొందరపాటు నిర్ణయం తీసుకునే అవకావం కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల వరకు పిసిసి చీఫ్‌గా రేవంత్ రెడ్డినే కొనసాగిస్తారన్న ప్రచారం సాగుతోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చిన రేవంత్ రెడ్డిని ఈ ఎన్నికల వరకు కొనసాగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. పలువురి దృష్టి పిసిసి పదవివపై ఉన్నా.. ఇప్పటికిప్పుడు మార్చే అవకాశం లేదని అంటున్నారు. పార్లమెంటులో కనీసం 14 సీట్లు గెలవాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. సిఎం రేవంత్ ఇప్పుడు తన దృష్టినంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపి సీట్లు సాధించడంపై పెట్టారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా ఇదే కోరుకుంటోంది. అందువల్ల పిసిసి చీఫ్‌గా రేవంత్ రెడ్డినే కొనసాగించాలన్న నిర్ణయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే పార్లమెంట్ ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి సిఎంగాను, పిసిసి చీఫ్‌గానూ కొనసాగుతారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డిపై అధిష్ఠానం ఎంతో నమ్మకంగా ఉంది. అందుకనే ముఖ్యమంత్రి పదవితోపాటు పార్టీ పగ్గాలను కూడా ఆయన వద్దే ఉంచింది. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగా ఉన్నవారే పిసిసి అధ్యక్షుడిగానూ వ్యవహరించిన దాఖలాలు తక్కువ. ఇప్పటివరకూ తెలుగునాట ఒక్క సందర్భంలోనే అలా జరిగింది. మర్రి చెన్నారెడ్డి మొదటిసారి ముఖ్యమం త్రి అయిన ప్పుడు కొంతకాలం ఆయన పిసిసి అధ్యక్షుడు గానూ వ్యవహరిం చారు. ఆ తర్వాత మళ్లీ ఆ ఘనత రేవంత్ రెడ్డికే దక్కింది. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడిన తరుణంలో పిసిసి అధ్యక్ష పదవిని మరొకరికి కట్టబెడితే లేనిపోని వివాదాలు తలెత్తే ప్రమాదం ఉంది. పైగా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించిన రేవంత్, లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయం చేకూరుస్తాడనే నమ్మకంతో పిసిసి అధ్యక్ష పదవిని మార్చకేడదన్న నిర్ణయంతో ఉంది. పార్టీపై కూడా రేవంత్ తనదైన శైలిలో పట్టు సాధిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కప్పల తక్కెడ అనీ, అసమ్మతులకు కేరాఫ్ అడ్రస్ అనీ పేరు. రేవంత్ కి ఈ విషయం ఇంకాస్త ఎక్కువే తెలుసు. అందుకనే మొదటి రోజునుంచీ పార్టీలో అందరినీ కలుపుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఎలాంటి భేషజాలకూ పోవడం లేదు. కాంగ్రెస్‌లో ఉన్న సీనియర్లను గౌరవిస్తూనే తను నిమిత్త మాత్రుడిని అన్న రీతిలో ముందుకు సాగుతున్నారు. వారందరిని మంత్రులుగా తీసుకున్నా కలుపుకుని పోతున్నారు. మొదటిసారిగా ప్రధాని మోడీని కలిసేందుకు అపాయింట్ మెంట్ లభించినప్పుడు, రేవంత్ ఒక్కరే వెళ్లి ప్రధానిని కలిసి ఉండవచ్చు. కానీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా వెంటబెట్టుకుని వెళ్లారు. ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన ప్రెస్ మీట్ లోనూ భట్టికి మైక్ ఇచ్చి మాట్లాడమన్నారు. తాను ప్రధానితో ఏం మాట్లాడననే విషయమై పార్టీలో వదంతులు రేకెత్తకూడదని ముందుచూపుతోనే ఆయన ఇలా చేశారు. అలాగే ఉత్తమ్‌తో కలసి వెళ్లిన్పుడు కూడా ఇలాగేచేశారు. కేంద్రమంత్రులను కలిసిన వివరాలను ఉత్తమ్ వివరించారు. మంత్రులకు శాఖల కేటాయింపుల కూడా ఢిల్లీ పెద్దల అనుమతితోనే చేపట్టారు. గతంలో ముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకున్నా, మంత్రుల్లోనూ, ఎమ్మెల్యేలలోనూ అసమ్మతి మొదలయ్యేది. ఢిల్లీకి వెళ్లి ముఖ్యమంత్రిపై అధిష్ఠానానికి ఉన్నవీ లేనివీ కల్పించి చెప్పేవారు. ఈ సంస్కృతికి రేవంత్ చెక్ పెడుతూ, తన నిర్ణయాలకు ముందుగానే అధిష్ఠానం అనుమతి తీసుకుంటున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ అయన అధిష్ఠానం అనుమతి తీసుకున్నారని, రేపోమాపో కొన్నిపోస్టుల భర్తీ జరుగుతుందనీ తెలుస్తోంది. మంత్రులలో చాలామంది కంటే వయసులో రేవంత్ చిన్నవారు. వయసులోనూ, పార్టీలోనూ తనకంటే అనుభవం ఉన్నవారనే ఉద్దేశంతో మంత్రులకు సముచిత గౌరవం ఇచ్చి ముందుకు తీసుకుని వెళుతున్నారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో సోనియా గాంధీని తెలంగాణనుంచి పోటీ చేయించాలన్న నిర్ణయం వెనక కూడా పార్టీ విజయం ఆధారపడి ఉంది. అదే జరిగితే, సోనియాగాంధీ ఇమేజీతో లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం ఉంటుంది.

కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాల అమలు రేవంత్ ప్రభుత్వానికి ఒక సవాల్ అనే చెప్పాలి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వం, సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు జరపడం కత్తిమీద సాములాంటిదే. అయితే చిత్తశుద్ధితో ముందుకు సాగాలని నిర్ణయించడం ద్వారా ఒక్కో పథకాన్ని గట్టెక్కించవచ్చు. అందుకే పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ సాగాలి. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చు. అందుకే ఎంపి ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలవాలి. అప్పటివరకు రేంవత్ ఉంటేనే

ఆదిత్య ఎల్-1 సంపూర్ణ విజయం..

ఎల్ 1 పాయింట్‌లోకి ప్రవేశించిన వ్యోమనౌక

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చరిత్రలో మరో మైలురాయిని చేరింది. సూర్యుని అధ్యయనం చేసేందుకు భారత్ తొలిసారి ప్రయోగించిన ప్రతిష్టాత్మక ఆదిత్య ఎల్- 1 మిషన్ సంపూర్ణ విజయాన్ని అందుకుంది.
ఆదిత్య వ్యోమనౌక తన ప్రయాణంలో తుది ఘట్టాన్ని పూర్తి చేసుకొని నేడు నిర్దేశిత గమ్యానికి చేరుకుంది. సాయంత్రం 4 గంటలకు సూర్యుడికి అతి సమీపంలోని లాంగ్రేజియన్ పాయింట్‌లోకి ప్రవేశించింది. ఈ ఉపగ్రహం హాలో కక్ష్య నుంచి సూర్యుడిని పరిశీలించనుంది. ఐదేళ్లపాటు భారత్‌కు తన సేవలును అందించనుంది
కాగా గతేడాది సెప్టెంబర్ 2వ తేదీన శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఆదిత్య ఎల్- 1 మిషన్ ప్రయోగించారు ఇస్రో శాస్త్రవేత్తలు. ఈ వ్యోమనౌక భూమి నుంచి అంతరిక్షంలో 127 రోజుల పాటు 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించి ఎల్-1 పాయింట్‌లోకి ప్రవేశించింది.భారత్ తరఫున సూర్యుడిని పరిశోధించేందుకు ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇదే. సౌర వాతావరణాన్ని లోతుగా అధ్యయనం చేయడం ఆదిత్య ఎల్ 1 లక్ష్యం. ఈ వ్యోమనౌక మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లింది. సౌర వాతావరణం, సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్ తదితర విషయాలను అధ్యయనం చేసేందుకు ఇవి కీలకమైన సమాచారాన్ని అందించనున్నాయి.

ఆదిత్య ఎల్-1 మిషన? సక్సెస్‌పై ప్రధానమంత్రి మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ మరో మైలురాయిని సాధించిందని పేర్కొన్నారు. ఆదిత్య ఎల్ 1 విజయంపై ఇస్రో శాస్త్రవేత్తలు ట్వీట్ చేశారు. ఆదిల్య ఎల్-1 మిషన్ సంపూర్ణ విజయం సాధించినట్లు చెప్పారు.

నేడు బంగ్లా పార్లమెంట్ ఎన్నికలు

ఏర్పాట్లు పూతి చేసిన ఇసి

ఢాకా,జనవరి6 బంగ్లాదేశ్ 12వ పార్లమెంట్ ఎన్నికలు ఆదివారం జరిగనున్నాయి. ఇందుకోసం ప్రచారం శుక్రవారంతో ముగిసింది. వాగ్దానాల వరద, రాజకీయ నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలకు తెరపడింది. ఈ ఎన్నికలు ప్రాథమికంగా ఏకపక్షంగా జరగనున్నాయి. అయినా ప్రజల్లో ఆ ఎన్నికల మూడ్ పెద్దగా కనిపించడం లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కాజీ హబీబుల్ అవల్ జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇప్పటికే పాతుకుపోయిన రెండు పార్టీల రాజకీయ వ్యవస్థను బద్దలు కొట్టకుండా దేశ రాజకీయ పరిస్థితిలో మార్పు సాధ్యం కాదని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్నికల్లో అభ్యర్థులు వాస్తవిక సమాచారాన్ని వెల్లడించుకుండా దాచి పెడుతున్నారు. తద్వారా దేశ ప్రజలను అంధకారంలో ఉంచుతున్నారు. దీంతో ప్రజలు అయోమయంలో పడి ఎన్నికల పట్ల విశ్వాసం కోల్పోతున్నారు. ఒకసారి అధికారంలో ఉన్నవారు అధికారాన్ని వదులుకోరు. తమ వద్ద పోగుపడిన సంపదను కాపాడుకోవడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని సంపదలను నిర్మించుకోవాలనే లక్ష్యంతో ముందుకు వస్తారు. రాజకీయాలను 'నిజాయితీ లేని బ్యూరోక్రాట్లు, వ్యాపారవేత్తలు రాజకీయ నాయకుల కూటమి' చేతుల్లో దేశం బందీ అయిందని ఈ పరిస్థితి మార్చేందుకు ఎన్నికలే సరైన మార్గమని పరిశీలకులు పేర్కొన్నారు..

ఉత్తరం మాధుర్యం..అమోఘం !

విజయవాడ,జనవరి6 ఉత్తరాల్లో ఉండే మజాయే వేరు. స్మార్ట్ ఫోన్లు వచ్చాక దాని మాధుర్యం పోయింది. వాట్సాప్‌లలో కూడా ఇలాంటి మాధుర్యం లేదు. కోడ్ భాషలో మాట్లాడుకోవడాలు, కేవలం ఫార్వార్డ్‌లకుమాత్రమే మనం పరిమితం అయ్యాం. వాట్సాప్ మెజేజుల్లో కొత్తదనం లేకుండ ఆపోయింది. గతంలో ఎంతో అందంగా, ఉత్తరాలు రాస్తే పదికాలాల పాటుచదువుకునే వారం . పెద్దలకు 'మహారాజశ్రీ' అనే పదం వాడేవారు. పిన్నలకు 'ప్రియమైన' లేక 'చిరంజీవి' పదాలు వాడే వారు.స్త్రీలకు పెద్దవాళ్ళైతే ' లక్ష్మి సమానురాలగు' పదాలు వాడేవారు. మరీ పెద్దవారలకైతే 'గంగాభాగీరథీ సమానురాలగు' అనే పదాలు వాడేవారు.ఆ రోజుల్లో పోస్టుకార్డులు ఎక్కువగా వాడేవారు.

ఉత్తరం ముక్క శరీర భాగంలో ఆరోగ్య సమాచారాలు, కష్టసుఖాలు, కుటుంబ సమస్యలు, బాంధవ్యాలకు అనుగుణంగా సంభోదించుకొంటూ, పెద్దలకు నమస్కారాలు, పిన్నలకు దీవెనలతో ముగిస్తుండేవారు. ఆనాటి ఉత్తరాల్లో ప్రేమ, పెద్దరికం, చక్కని బాంధవ్యాలు కనిపించేవి. వివాహాలు, అమ్మాయిల వోణీ ధారణ లాంటి శుభ సమాచారాలుంటే ఉత్తరానికి నలుమూలల పసుపు రాసి పంపిస్తుండేవారు. చావులాంటి అశుభ వార్తలుంటే సిరా ఉత్తరానికి నలుమూలల రాసి పంపిస్తుండేవారు.
అలాంటి ఉత్తరాలు వస్తే చదివి బయటే చించి పడేస్తుండేవారు. మామూలు ఉత్తరాలను ఒక తీగెకు గుచ్చి పదిలంగా ఉంచుతుండేవారు.నేడు ఉత్తరాల సాంప్రదాయం పోయింది. కార్డులను అస్సలువాడడంలేదు. భాషలో సంస్కారహీనత, పెద్దలంటే నిర్లక్షత, గౌరవం కానరావడం లేదు. వాట్సాప్ ద్వారా అర్థం కాని లఘు సందేశాలు పంపించి చేతులు దులిపేసుకుంటారు. సాంకేతికంగా వచ్చిన మార్పుల కారణంగా ఉత్తరం ప్రాముఖ్యం పూర్తిగా తగ్గిపోయిందనే చెప్పాలి.

ప్రాజెక్టుల ఘనత వైఎస్‌దే

- బాబు హయాంలో అభివృద్ధి శూన్యం

-ఎంపి అవినాశ్ రెడ్డి

కడప,జనవరి6 రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చలువేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మరోమారు గుర్తు చేశారు. ఆనాడు జలయజ్ఞంతో అనేక ప్రాజెక్టును చేపట్టిన ఘనత వైఎస్‌దన్నారు. పైడిపాలెం రిజర్వాయర్ పనలను 90శాతం వైఎస్ఆరే పూర్తి చేశారన్నారు. అంతా తామే చేశామని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టుల పేరు ఎత్తితేనే రాష్ట్ర ప్రజలందరికీ వైఎస్ఆర్ గుర్తుకు రావడం చంద్రబాబుకు తెలియదా అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు నుంచి గండికోట వరకు 80 శాతం పనులు చేసిన ఘనత వైఎస్ఆర్‌దేనన్నారు. గండికోట నుంచి పైడిపాలెం ట్రయల్ రన్ చేసి నీరు ఇచ్చామంటే ఇచ్చినట్లు చెప్పుకోవడానికి టీడీపీ కుటిల
రాజకీయాలు చేస్తోందన్నారు. జగన్ సిఎం అయ్యాక చేసిన హామీలను అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయని ఘనత చంద్రబాబుదని అన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి ఊసే లేదన్నారు. విభజన చట్టంతో పోలవరం ప్రాజెక్టును చెర్చి, కెంద్ర ప్రభుత్వమె ప్రాజెక్టు నిర్మాణ పూర్తి బాధ్యతలు చేపట్టాలని విభజన చట్టంలోనే ఉందన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దాదాపు రూ. 5వేల 500కోట్ల రూపాయల ప్రాజెక్టు పనులు చేపట్టారన్నారు. రూ.16వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టు నిర్మాణ అంచనాలను రూ.43 వేల కోట్లకు పెంచుకొని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చి తన అనుయాయులకు ప్రజాధనాన్ని దోచి పెట్టాడని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు వైఎస్ హయాంలో దాదాపు 80 నుంచి 90 శాతం పూర్తయిన విషయం చంద్రబాబు మరచిపోయారని ఎద్దేవా చేశారు. సామాజిక బాధ్యతతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి దేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అని తెలిపారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక కులమత వర్గ విభేదాలు లేకుండా పరిపాలన సాగించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నాడు-నేడు పథకంలో విలేజ్‌క్లీనిక్‌లు సామాజిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి దేశంలోనే ఆదర్శం అన్నారు. ప్రజా ఆరోగ్యం పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధ అమోఘం అని ఆయన పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి వర్గాన్ని ఆదరిస్తూ చట్టపరంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తూ పరిపాలన చేయడం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమయిందన్నారు. అతి సామాన్యుడు కూడా చట్టాలగురించి, న్యాయాల గురించి పోలీస్‌స్టేషన్‌లకు వెళ్లకుండానే ఫిర్యాదులు చేసే వెసులుబాటు ప్రజా పరిపాలనలో రావడం ఎంతో శ్రేయస్కరం అయిందని తెలియజేశారు.

బిఆర్ఎస్‌లో తొందరపాటు

ప్రబుత్వాన్ని నిలదీయడం లక్ష్యంగా ప్లాన్

హైదరాబాద్,జనవరి6 తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిప్పటి నుంచి రెండు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన హామీల ప్రకారం మరిన్ని పథకాలను అమలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంపై కాంగ్రెస్ అశ్రద్ధ వహిస్తోందంటూ బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అందుకుగాను రేవంత్ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది బీఆర్ఎస్. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. మరి, ఈ నిరసనలు ఎందుకో? దేనికోసమో ఇప్పుడు తెలుసుకుందాం. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ఆందోళనలకు సిద్ధమవుతోంది బీఆర్ఎస్. సిద్ధమ వడమే కాదు.. ఆల్రెడీ నిరసనలకు పిలుపుస్పోసింది ప్రతిపక్షం. గృహలక్ష్మి, దళితబంధు, గొర్రెల పంపిణీ వంటి సంక్షేమ పథకాలను కొనసాగిం చాల్సిందే అంటోన్న బీఆర్ఎస్.. వాటిని రద్దుచేస్తే ఊరుకునేది లేదంటూ వార్నింగ్ ఇస్తోంది. ప్రజలకు లబ్ది చేకూర్చే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడమంటే బలహీనవర్గాలకు తీరని ద్రోహం చేయడమేనని మండిపడుతోంది. పార్టీ నేతలు, శ్రేణులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన కేటీఆర్, హరీష్.. ఆయా పథకాలను రద్దుచేస్తే పెద్దఎత్తున నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు లబ్ది చేకూర్చే పథకాలను రద్దుచేస్తే చూస్తూ ఊరుకోబోమంటూ అల్టిమేటం ఇచ్చారు కేటీఆర్. ప్రజాసంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళితబంధు లాంటి పథకాలను కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు.

ఒకవేళ ఈ పథకాలను రద్దుచేస్తే మాత్రం పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు. పట్టణాల అభివృద్ధికి గత ప్రభుత్వం కేటాయించిన నిధులను కూడా నిలిపివేస్తున్నారని మండిపడ్డారు. ఇలాగైతే ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు కేటీఆర్.

వీటన్నింటిపై ఎక్కడికక్కడ నిరసనలు తెలపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలకు సూచించారు. ప్రజాసంక్షేమం కోసం లబ్దిదారుల తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

ఏథర్ నుంచి కొత్త స్కూటర్..

సింగిల్ ఛార్జ్‌తో 157 km

ఎ ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఏథర్ (%ఖ్‌స్త్రవతీ%) నుంచి మరో కొత్త స్కూటర్ విడుదలైంది. ఎప్పటి నుంచో టీజర్లతో ఊరిస్తూ వస్తున్న ఏథర్ 450 అపెక్స్ (%ఖ్‌స్త్రవతీ 450ఖాజూవజ%)ను ఆ సంస్థ శనివారం లాంచ్ చేసింది.దీని ధర రూ.1.89 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. ఏథర్ ప్రస్తుతం 450 ఎస్, 450 ఎక్స్ పేరిట రెండు మోడళ్లను విక్రయిస్తోంది. వాటితో పోలిస్తే కొత్త స్కూటర్‌లో అదనంగా ఏమేం తీసుకొచ్చారు? కొత్త స్కూటర్ విశేషాలు ఇప్పుడు చూద్దాం..
ఏథర్ కొత్త స్కూటర్‌లో 3.7% బ్యాటరీ ఇచ్చారు. ఇది సింగిల్ ఛార్జితో 157 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ చెబుతోంది. ఇందులో మొత్తం ఐదు రైడింగ్ మోడ్‌లు ఇచ్చారు. వ్రాప్ మోడ్ స్థానంలో కొత్తగా వ్రాప్ ప్లస్‌ను పరిచయం చేశారు. అలాగే మ్యాజిక్ ట్విస్ట్ అనే ఫీచర్‌ను తీసుకొచ్చారు. సాధారణంగా బ్రేక్ వేసేటప్పుడు థ్రోటల్ రిలీజ్ చేస్తూ.. బ్రేక్ అప్లయ్ చేస్తుంటాం. ఈ కొత్త ఫీచర్‌లో థ్రోటల్ రిలీజ్ చేసిన ప్రతిసారీ బ్రేక్ వేయాల్సిన అవసరం ఉండదు. ఆటోమేటిక్‌గా బ్రేక్ అప్లయ్ అవుతుంది.

మన దేశంలో అత్యధిక బంగారం ఎవరి దగ్గర ఉందో తెలుసా? ఏ దేశంలో ఎక్కువగా ఉంది?

బంగారం.. దీనికి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక స్థానముంది. బంగారం అంటే మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు, ఇతర శుభ సందర్భాలలో బంగారం షాపులన్ని కిటకిటలాడుతుంటాయి.అయితే భారతదేశంలో బంగారం నిల్వలు భారీగానే ఉన్నాయి. భారత్‌లో అత్యధిక బంగారం యజమాని ఎవరో తెలుసా? ఈ ప్రశ్నకు సమాధానం- భారతీయ కుటుంబం. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం.. భారతీయ కుటుంబాల వద్ద ప్రపంచంలోనే అత్యధిక బంగారు నిల్వలు ఉన్నాయి.భారతీయ కుటుంబాల వద్ద ఎంత బంగారం ఉంది?
చాలా వరకు బంగారం తరం నుండి తరానికి బదిలీ అవుతోంది. ఇది కాకుండా, భారతీయ కుటుంబాలలో వివాహం వంటి వివిధ శుభ సందర్భాలలో బంగారం ఇచ్చే సంప్రదాయం ఉంది. శతాబ్దాలుగా మహిళలు బంగారాన్ని వారసత్వంగా స్వీకరిస్తున్నారు. అంచనాల ప్రకారం, భారతీయ కుటుంబాల వద్ద దాదాపు 25000 టన్నుల (సుమారు 2,26,79,618 కిలోలు) బంగారం ఉంది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా డైరెక్టర్ సోమసుందరం మాట్లాడుతూ, 2020-21 అధ్యయనం ప్రకారం.. భారతీయ కుటుంబాల వద్ద 21-23000 టన్నుల బంగారం ఉంది. ఇప్పుడు (2023 నాటికి) అది దాదాపు 24-25000 టన్నులకు (25 మిలియన్ కిలోల కంటే ఎక్కువ) పెరిగింది. ఇది చాలా బంగారం ఇది నివేదిక ప్రకారం.. ప్రపంచంలోని బంగారంలో 11 శాతం భారతీయ కుటుంబాలు మాత్రమే కలిగి ఉన్నాయి. ఇది అమెరికా, స్విట్జర్లాండ్, జర్మనీ, ఐఎంఎఫ్‌ల మొత్తం బంగారం నిల్వల కంటే ఎక్కువ.ఇక రెండో స్థానంలో ప్రపంచంలో అత్యధిక బంగారం ఉన్నది సౌదీ రాజకుటుంబం. 'గ్లోబల్ బులియన్ సప్లయర్' నివేదిక ప్రకారం, సౌదీ రాజకుటుంబం 1920లలో చమురు సంపాదనతో బంగారాన్ని విస్తృతంగా కొనుగోలు చేసింది. అలాగే వందల టన్నుల బంగారాన్ని కలిగి ఉంది

మోదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం..

ఈ కంపెనీలకు కొత్త రూల్స్!

ఇండియన్ ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఈ సంవత్సరం కొత్త తయారీ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, కంపెనీల ఉత్పత్తులను పరీక్షించి అవన్నీ సంతృప్తికరమైన ఫలితాలను పొందిన తరువాత మాత్రమే ప్రొడక్షన్, మార్కెట్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది.దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

ఫార్మా కంపెనీల మెటీరియల్స్, మెషీన్లు, ప్రాసెస్ వంటివన్నీ కూడా తప్పకుండా కొత్త ప్రమాణాలను అనుకూలంగానే ఉండాలని భారత ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసింది. ఇందులో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తుల నాణ్యతకు తయారీదారు బాధ్యత వహించాలని పేర్కొంది.

50 బిలియన్ల పరిశ్రమ ప్రతిష్టతను కాపాడటానికి కర్మాగారాల పరిశీలనను మోదీ ప్రభుత్వం వేగవంతం చేసింది. కంపెనీల ఉత్పత్తులు నాణ్యమైనవిగా ఉన్నప్పుడు రోగులు ప్రమాదంలో పడే అవకాశం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని సంస్థల ఉత్పత్తులను నిశితంగా పరీక్షించి, సంతృప్తికరమైన ఫలితాలను పొందినప్పుడే మార్కెట్ చేసుకోవాలని ఆదేశించారు.
2022 డిసెంబర్ నుంచి సుమారు 162 ఫార్మా కంపెనీలలో ఇన్‌కమింగ్ ముడి పదార్థాల టెస్టింగ్ లేకపోవడాన్ని ఆరోగ్య మంత్రిత్వ శాఖ గుర్తించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్దేశించిన అంతర్జాతీయ ఔషధాల తయారీ ప్రమాణాలను కలిగి ఉన్న కంపెనీలు భారతదేశంలో చాలా తక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు.
పెద్ద ఔషధ తయారీదారులు ఆరు నెలల్లోగా, చిన్న పరిశ్రమలు 12 నెలల్లోగా కొత్త ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా వెల్లడించింది. అయితే ఈ గడువు పెంచాలని, ఇప్పటికే భారీ అప్పుల్లో ఉన్న కంపెనీలు ఈ కొత్త నిబంధనలను అనుసరించాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి ఉంటుందని, ఖర్చు తీవ్రత ఎక్కువైతే దాదాపు సగం కంపెనీలు క్లోజ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

గుడ్‌న్యూస్.. టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా సారథిగా ఎవరంటే?

క్లారిటీ ఇచ్చిన ఐసీసీ.. ఇదిగో ఫొటో..

మెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా నిర్వహించనున్న20 ప్రపంచ కప్-2024 షెడ్యూల్ జనవరి 5, శుక్రవారం విడుదలైంది.ఈ ఐసీసీ టీ20 టోర్నీలో భారత జట్టుకు కెప్టెన్‌గా ఎవరు వ్యవహరిస్తారనే ప్రశ్న అభిమానుల మదిలో మెదులుతూనే ఉంది. మరోవైపు ఐసీసీ కొన్ని జట్ల కెప్టెన్ల పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. భారత జట్టు జెర్సీలో రోహిత్ శర్మను చూపించడంతో ఊహాగానాలకు తెరదింపినట్లైంది.

రోహిత్ శర్మ కెప్టెన్?

షెడ్యూల్‌తో పాటు ఐసీసీ విడుదల చేసిన పోస్టర్‌లో భారత జట్టు జెర్సీలో రోహిత్ శర్మ మాత్రమే కనిపిస్తున్నాడు. దీనిపై కొందరు అభిమానులు కూడా టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా కెప్టెన్సీని రోహిత్ స్వీకరిస్తాడని వ్యాఖ్యానించారు. అయితే, ఇది ఇంకా అధికారికంగా మాత్రం ప్రకటించడలేదు. ఎందుకంటే ఇప్పటి వరకు జట్లను ప్రకటించలేదు. ఇంతకుముందు, రోహిత్, విరాట్ కోహ్లి %ఉ%20 ప్రపంచ కప్‌కు తాము అందుబాటులో ఉన్నామని ప్రకటించినట్లు ఒక నివేదిక కూడా వచ్చింది. కాగా, టీ20 ప్రపంచకప్‌లో రోహిత్ శర్మకు భారత కెప్టెన్సీ ఇవ్వవచ్చని కూడా భావిస్తున్నారు.

పాకిస్థాన్ సారథిగా ఎవరంటే..

పేసర్ షాహీన్ షా అఫ్రిది పాకిస్థాన్ జెర్సీలో కనిపిస్తున్నాడు. దీన్ని బట్టి భారత్ పొరుగు దేశం జట్టుకు షాహీన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని స్పష్టమవుతోంది. ప్రపంచకప్-2023 తర్వాత బాబర్ ఆజం అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీని విడిచిపెట్టాడు. ఆ తర్వాత షహీన్‌కు టీ20 ఫార్మాట్‌కు కెప్టెన్సీ అప్పగించారు. వీరితో పాటు జోస్ బట్లర్ ఇంగ్లండ్ కెప్టెన్‌గా, రోవ్‌మన్ పావెల్ వెస్టిండీస్ కెప్టెన్‌గా కనిపిస్తున్నారు.

ముగిసిన వార్నర్ శకం..

ఎన్నో అద్భుతాలు! అదొక్కటే మాయని మచ్చ?

ఆస్ట్రేలియా టెస్టు క్రికెట్‌లో ఓ శకం ముగిసింది. స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ టెస్టులకు విడ్కోలు పలికాడు. పాకిస్తాన్‌తో మూడో టెస్టు అనంతరం రెడ్‌బాల్ క్రికెట్ నుంచి డేవిడ్ భాయ్ తప్పుకున్నాడు. నాలుగో రోజు ఆట సందర్భంగా వార్నర్ బ్యాటింగ్ వచ్చినప్పుడు స్టేడియం దద్దరిల్లిపోయింది.
పాకిస్తాన్ ఆటగాళ్ల సైతం వార్నర్‌కు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. ఇక మూడో టెస్టులో పాకిస్తాన్‌ను 8 వికెట్ల తేడాతో ఆసీస్ చిత్తు చేసింది. ఈ విజయంతో వార్నర్‌కు ఆసీస్ ఘనమైన విడ్కోలు పలికింది. తన చివరి టెస్టు ఇన్నింగ్స్‌ను వార్నర్ హాఫ్ సెంచరీతో ముగించాడు. సెకెండ్ ఇన్నింగ్స్‌లో 74 బంతులు ఎదుర్కొన్న వార్నర్.. 7 ఫోర్లతో 57 పరుగులు చేశాడు.కివీస్‌తో మొదలెట్టి పాక్‌తో ముగింపు..
2011లో న్యూజిలాండ్‌పై టెస్టుల్లో అరంగేట్రం చేసిన వార్నర్.. 13 ఏళ్ల పాటు తన సేవలను ఆస్ట్రేలియా క్రికెట్‌కు అందించాడు. తన ఈ సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో అద్భుతమైన విజయాల్లో డేవిడ్ భాయ్ భాగమయ్యాడు. ఓపెనర్‌గా ఎన్నో చిర్మసరణీయ విజయాలను కంగరూలకు అందించాడు. ఫార్మాట్ ఏదైనా వార్నర్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి బౌలర్లకు గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి.
అటువంటి విధ్వంసకర ఆటగాడు తప్పుకోవడం నిజంగా క్రికెట్ ఆస్ట్రేలియాకు తీరని లోటు అనే చెప్పాలి. తన టెస్టు కెరీర్‌లో 111 మ్యాచ్‌లు ఆడిన వార్నర్.. 44. 59 సగటుతో 8695 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 26 సెంచరీలు, 3 డబుల్ సెంచరీలు, 56 అర్ధ శతకాలు ఉన్నాయి.

మాయని మచ్చలా..

అయితే వార్నర్‌కు తన అద్భుత కెరీర్‌లో బాల్‌టాంపరింగ్ వివాదం మాత్రం ఓ మాయని మచ్చలా మిగిలిపోయింది. ఆస్ట్రేలియా జట్టు మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడేందుకు 2018 మార్చిలో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది. కేప్‌టౌన్‌లో టెస్టు మ్యాచ్ సమయంలో ఆసీస్ ఆటగాడు కామెరూన్ బ్యాన్‌క్రాఫ్ట్ సాండ్‌పేపర్‌తో బంతిని రుద్దుతూ కెమెరా కంట పడ్డాడు.బాల్ ట్యాంపరింగ్ చేసి బంతి ఆకారాన్ని మార్చేందుకు ప్రయత్నించిన అతడిపై విచారణ జరపగా.. అందులో వార్నర్ హస్తం ఉందని తేలింది. దాంతో వార్నర్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా రెండేళ్ల పాటు నిషేదం విధించింది. తర్వాత అతడిపై బ్యాన్ ఎత్తివేసినప్పటికీ.. ఆ వివాదం ఓ పీడకలలా మిగిలిపోయింది. కాగా వార్నర్ టెస్టులతో పాటు వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపై టీ20ల్లో మాత్రమే వార్నర్ ఆడనున్నాడు.

ఇంగ్లండ్‌తో తలపడే భారత్-'ఏ' జట్టు ప్రకటన.. కెప్టెన్ అతడే!



ఇంగ్లండ్‌తో టీమిండియా టెస్టు సిరీస్‌కు ముందు.. వామప్ మ్యాచ్‌ల కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి భారత్-'ఏ' జట్టును ప్రకటించింది.

ఇంగ్లండ్ లయన్స్‌తో తలపడేందుకు 13 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసినట్లు తెలిపింది.

మెన్స్ సెలక్షన్ కమిటీ సెలక్ట్ చేసిన ఈ టీమ్‌కు బెంగాల్ క్రికెటర్ అభిమన్యు ఈశ్వరన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని పేర్కొంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను బీసీసీఐ శనివారం వెల్లడించింది. ఇంగ్లండ్ లయన్స్‌తో భారత్-'ఏ' జట్టు మొత్తం రెండు వామప్ మ్యాచ్‌లు ఆడుతుందని తెలిపింది.అదే విధంగా... జనవరి 12- 20 మధ్య ఈ మ్యాచ్‌లను నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇదిలా ఉంటే.. జనవరి 25 నుంచి టీమిండియా- ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆరంభం కానున్న విషయం తెలిసిందే. అంతకంటే ముందు.. ఇంగ్లండ్ లయన్స్ భారత్-'ఏ' జట్టుతో ఈ మేరకు వామప్ మ్యాచ్‌లు ఆడనుంది.ఇంగ్లండ్ లయన్స్‌తో తలపడే భారత్-'ఏ' జట్టుఅభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ప్రదోష్ రంజన్ పాల్, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), మానవ్ సుతార్, పుల్కిత్ నారంగ్, నవదీప్ సైనీ, తుషార్ దేశ్‌పాండే, విద్వత్ కావేరప్ప, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), ఆకాశ్ దీప్.



గుంటూరు కారం భలే క్రేజ్

అతడు, ఖలేజా చిత్రాల తర్వాత త్రివిక్రమ్-మహేశ్ బాబు కాంబినేషన్లో వస్తున్న చిత్రం 'గుంటూరు కారం' పై ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రంలో లిరికల్ సాంగ్స్ లక్షల వ్యూస్‌తో యూట్యూబ్‌ను షేక్ చేస్తున్నాయి. ఇప్పుడు సినిమా ప్రీమియర్ షో విషయంలోను రికార్డు సృష్టించింది. 'గుంటూరు కారం' కోసం జనవరి 11న అమెరికాలో 5,408 ప్రీమియర్ షోలు వేయనున్నారు. తెలుగు సినిమాకు ఇన్ని షోలు వేయడం రికార్డని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మాత నాగవంశీ సినిమాపై మరోసారి ధీమా వ్యక్తం చేశారు. సినిమా అద్భుతంగా వచ్చిందనీ, తమన సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళు ్తందని చెప్పారు. అయితే ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక శనివారం హైదరాబాద్‌లో జరగాల్సి ఉంది. కానీ సెక్యూరిటీ, పోలీసు అనుమతులు ఇతర కారణాలతో ఈవెంట్ వాయిదా పడింది. ఈ విషయంలో మాత్రం అభిమానులు నిరుత్సాహపడుతున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో కథానాయికలుగా నటించారు.



గీతాంజలి మళ్లీ వచ్చింది.. ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది. 2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్

, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అంజలి 50వ సినిమాగా రానున్న ఈ చిత్రానికి కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివతుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు.

ఇప్పటికే కొత్త సంవత్సరం కానుకగా మూవీ నుంచి అంజలి ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు హీరో సునీల్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో పాడుబడిన బిల్డింగ్‌లో అంజలి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ, సునీల్ ఉండగా.. పైకి దేనినో సీరియస్‌గా చూస్తున్నట్లు ఉంది. ఇక వీళ్ళందరూ ఎందుకు అలా చూస్తున్నారు అనేది తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు వెయిట్ చేయాల్సిందే.

ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

8న దేవర చిత్రం ఫస్ట్ గ్లింప్స్ విడుదల

ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న చిత్రం 'దేవర' చిత్రానికి సంబంధించి పోస్టర్స్ తప్ప వీడియో గ్లింప్స్ ఏమీ బయటకు రాలేదు. ఇప్పుడు గ్లింప్స్‌కు ముహూర్తం కుదిరింది. ఈ నెల 8న దేవర చిత్రం ఫస్ట్ గ్లింప్స్‌ను వదలనున్నారు మేకర్స్. ఇదే తరుణంలో మరో గుడ్‌న్యూస్ చెప్పింది చిత్ర బృందం. ఆ చిత్రం ఆడియో హక్కుల్ని బాలీవుడ్ దిగ్గజ మ్యూజిక్ సంస్థ టీ-సిరీస్ సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని టీ సిరీస్ సంస్థ ట్వీట్ చేసింది. 'దేవర సినిమా ఆడియో రైట్స్ సొంతం చేసుకోవడం గర్వంగా ఉంది. కొరటాల శివ విజన్, అనిరుద్ధ్ మాస్టరింగ్ మ్యూజిక్ సినిమాను మరోస్థాయికి తీసుకెళ్తుంది అనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. అయితే భారీ మొత్తంలో చెల్లించి ఈ హక్కుల్ని తీసుకున్నట్లు సమాచారం. ఈ నెల 8న దేవర గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు నిర్మాణ సంస్థ నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెబుతు ఓ పోస్టర్ విడుదల చేసింది. దీంతో ఫ్యాన్స్ అంతా ఈ గ్లింప్స్‌ను ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఎదురుచూస్తున్నారు. దీనికి సంబంధించి మరో వార్త కూడా వైరల్ అవుతోంది. గ్లింప్స్‌ను వెండితెరపై చూసే అవకాశం ఉందని సోషల్ మీడియాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా 12న 'గుంటూరు కారం', 'హనుమాన్' సినిమాలు థియేటర్‌లో సందడి చేయనున్నాయి. 'హనుమాన్' సినిమాకి 'దేవర' గ్లింప్స్‌ను అటాచ్ చేయనున్నారట. 'హనుమాన్' మూవీ చూడడం కోసం థియేటర్లకు వచ్చిన ప్రేక్షకుడికి 'దేవర' గ్లింప్స్ డబుల్ ట్రీట్ ఇవ్వనుంది. ఎన్‌టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో వచ్చిన 'జనతా గ్యారేజ్' సూపర్ హిట్ అయింది. తదుపరి శివ తీసిన 'ఆచార్య'తో మొదటి ఫ్లాప్ అందుకున్నారు. అందుకే విజయబాటలో పడాలని తన ఆశలన్నీ 'దేవర'పైనే పెట్టుకున్నారు కొరటాల శివ. ఈ చిత్రంలో ఎన్‌టీఆర్ సరసన హీరోయిన్‌గా శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటిస్తోంది. సైఫ్ అలీఖాన ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. అనిరుద్ధ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం మొదటి భాగం ఏప్రిల్ 5న విడుదల కానుంది.

తండేల్ ప్రచార వీడియో విడుదల



నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న 'తండేల్' సినిమా షూటింగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనికి చందూ మొండేటి దర్శకుడు, ఈ సినిమాని గీత ఆర్ట్స్ బ్యానర్ మీద అల్లు అరవింద్ సమర్పిస్తుండగా బన్నీ వాసు నిర్మిస్తున్నారు. చిత్ర నిర్వాహకులు ఈ సినిమా మొదటి ప్రచార వీడియో విడుదల చేశారు. నాగ చైతన్య సముద్రం మీదకి చేపలు పట్టడానికి వెళితే, తప్పిపోయి పాకిస్తాన్ దేశానికి వెళ్లి అక్కడ సైనికులకు దొరికిపోతాడు. అక్కడ పాకిస్తాన్ జైల్లో నాగ చైతన్య ఉంటే, ఇక్కడ అతని ప్రియురాలు సాయి పల్లవి సముద్రం ఇవతలి ఒడ్డున అతనికోసం ఎదురుచూస్తూ ఉంటుంది. ఈ ప్రచార చిత్రాలు ప్రతి సన్నివేశం ఆసక్తికరంగా తీయడమే కాకుండా, అవి ఎంతో ఉన్నతమైన సాంకేతికతని కూడా వాడినట్టుగా స్పష్టంగా తెలుస్తోంది. ఎందుకంటే నాగ చైతన్య సముద్రంలోకి వెళ్లడం, పాకిస్తాన్ సైనికులకు దొరికిపోవడం ఇవన్నీ ఎంతో హృద్యంగా చిత్రీకరించారు. 'తండేల్' కథ నేపథ్యం శ్రీకాకుళం దగ్గర జరిగిన ఒక కథ ఆధారంగా తీసుకొని నిర్మిస్తున్నారు కాబట్టి, నాగ చైతన్య శ్రీకాకుళం యాస కూడా బాగానే మాట్లాడటం అలవాటు చేసుకున్నాడు. 'దద్దా గుర్తెట్టుకో, ఈపాలి ఏట గురితప్పేదే లేదేస్. ఇక రాజులమ్మ జాతరే' అని మాటతో ప్రారంభం అవుతుంది. దేవి శ్రీ ప్రసాద్ నేపథ్య సంగీతం ఈ చిత్రాలకి మంచి తోడ్పాటు అందించటమే కాకుండా, ఆసక్తికరంగా ఉండేట్టు చేసింది.

సంక్రాంతి చుట్టూ సాగే కథ

నా సామిరంగా కథపై అప్పుడే ఊహాగానాలు నాగార్జున, అల్లరి నరేష్, రాజ్ తరుణ్ నటిస్తున్న 'నా సామిరంగ' సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదలవుతోంది. విజయ్ బిన్నీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో ఆషిక రంగనాథ్, రుక్సార్ ధిల్లాన్, మిర్న కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ఇప్పటికే బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చుస్తున్నారు. ఈ సినిమాకి సుమారు రూ. 45 కోట్ల వరకు అయిందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. అందుకే ఈ సినిమాని ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతికి విడుదల చెయ్యాలని అనుకొని, విడుదల చేస్తున్నారు. ఎందుకు ఈ సినిమా సంక్రాంతికి విడుదలవ్వాలని ఈ చిత్ర నిర్వాహకులు పట్టు పట్టారు అంటే, ఈ సినిమా కథా నేపథ్యం అటువంటిది అని అంటున్నారు. ఇకపోతే ఈ సినిమా కథ కొంచెం లీకయింది. ఈ సినిమా కథ మొత్తం మూడు రోజుల్లో జరిగే కథ అని అంటున్నారు. మధ్యలో ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాలు తప్పితే ఈ సినిమా కథ భోగి నాడు మొదలై కనుమ నాడు ముగుస్తుంది అని అంటున్నారు. అందుకే ఇది సంక్రాంతి పండగ నేపథ్యం వున్న కథ అని అందుకే సంక్రాంతికి విడుదలైతేనే బాగుంటుందని చిత్ర నిర్వాహకులు రాత్రి పగలు పని చేసి సినిమాని పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. భోగి నాడు ఏమి జరిగింది, దానివల్ల ఎదురయ్యే సంఘటనలు ఏంటి, మళ్ళీ కనుమ నాడు ఈ కథ ఎలా పూర్తయింది అనేదే సినిమా అని

అంటున్నారు. ఈ సినిమాకి చిట్టూరి శ్రీనివాస్ నిర్మాత. నాగ్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న పూర్తిస్థాయి మాస్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'. అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్, అల్లరి నరేష్ ఇంట్రోను చిత్రబృందం విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.